






నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 13, ఆగస్టు, 2025




- రెండు వర్గాలుగా చీలిన సొసైటీ సభ్యులు
- నిజాలు నిగ్గు తేల్చాలంటున్న ప్రజలు
- విచారణ పారదర్శకంగా జరిగేనా?

## మొగలపల్లి సొసైటీలో
# ముసలం



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- మొగళ్ళపల్లి గ్రామానికి చెందిన భూమిపుత్ర గిరిజన మహిళా సొసైటీలో ముసలం పుట్టింది.సభ్యులు రెండు వర్గాలుగా చీలిపోయి ఒక వర్గం తమకు అన్యాయం జరిగిందని పత్రికా ప్రకటనలు ఇస్తుండగా మరొక వర్గం రీచ్ నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగలేదని రేజింగ్ కాంట్రాక్టర్ తమకు న్యాయమే చేస్తున్నారని "కొన్ని" పత్రికలకు ప్రకటనలు ఇస్తున్నారు.భూమిపుత్ర సొసైటీలో 76 మంది సభ్యులు ఉండగా అందులో పాలకవర్గంతో పాటు కొంతమంది సభ్యులు ఒక వర్గంగా ఉండగా మిగిలిన వారంతా వారికి వ్యతిరేకంగా ఉన్నారు. రేసింగ్ కాంట్రాక్టర్ తో కమిటీ సభ్యులు కుమ్మక్కై ఇసుకరీచ్ నిర్వహణ గురించి తమకు ఏమీ చెప్పడం లేదని, సొసైటీ కి సంబంధించిన రిజిస్టర్లు మిగతా పుస్తకాలు అన్ని రేసింగ్ కాంట్రాక్టర్ వద్దనే ఉంచారని ఆరోపిస్తూ గత కొద్ది రోజుల క్రితం సొసైటీ సభ్యులు కొంతమంది ఇసుక రీచ్ వద్ద ఆందోళన చేశారు.

2వ పేజీలో...



## భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు
# అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) : భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, రాష్టంలో ఎక్కడా ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, రాష్ట ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు లతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రివర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

- రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు
- విద్యుత్ పునఃరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ
- 24×7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- ఆకస్మిక వరదల సమయంలో ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లను సిద్ధం చేసుకోవాలి
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- ఉధృతంగా ప్రవహించే వాగులు నీటి వనరుల సమీపంలో రాకపోకలు నిలిపి వేయాలి
- భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం సీఎం రేవంత్ రెడ్డి

2వ పేజీలో...



- మైనారిటీ మహిళల పంపిణీకై ఎంపీడీవో ఆఫీస్ కి వచ్చిన మిషన్లు
- 18 మిషన్లు చోరీలో హస్తం ఎవరిది
- దొంగను పట్టేది ఎవరు

## కుట్టు మిషన్ల దొంగ
# దొరికెదేన్నడు..?

3లో

అశ్వరావుపేట ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- అశ్వరావుపేట ఎంపీడీవో కార్యాలయం నందు పేద మైనారిటీ మహిళల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఆ మంజూరుకి గాను ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ వెంట వెంటనే రావటంతో పంపిణీకి బ్రేక్ పడింది. తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై అంత శ్రద్ధ చూపకపోవడం, తర్వాత పరిణామాల దృష్ట్యా ఎంపీఓ రూమ్ నుండి ఎంపీపీ రూమ్‌లోకి మార్చే క్రమంలో 100 మిషన్లో నుండి 18 మిషన్లు కనిపించకపోవడం అంతకు ముందుగా ఒక ఎంపీడీవో పదవి విరమణ, మరో ఎంపీడీవో బదిలీపై వెళ్లారు. ఎంపీడీవోలు బదిలీ సమయంలో కుట్టుమిషన్లు మాయమయ్యాయా..? మాయం చేశారా..? ఆ విషయమై మాజీ ఎంపీడీవో పోలీసులకు వినతి పత్రం అందించారు.





## తెలుగుదేశం ఆవిర్భావంతో పేద ప్రజలలో వెలుగులు నింపిన
# మహా నాయకుడు ఎన్టీఆర్..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) : తెలుగుదేశం పార్టీని ఆవిర్భావం చేసి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని నాచారం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నేత, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.

2లో

- ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందమూరి రామకృష్ణ..

# మొగలపల్లి సొసైటీలో ముసలం

మొదటి పేజీ తరువాయి



ఆ తర్వాత జిల్లా సహకార కార్యాలయంలో ఫిర్యాదు చేయగా విచారణ కోసం వచ్చిన సహకార కార్యాలయ అధికారి ఊరిలోకి వెళ్లకుండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయకుండా రేజింగ్ కాంట్రాక్టర్ ఇంటి వద్ద కమిటీ సభ్యులను విచారించి వారికి నోటీసులు ఇచ్చారు. అనంతరం జరిగిన పరిణామాలలో మళ్లీ మొగళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆ అధికారే ఇరు వర్గాల వద్ద వాంగ్మూలం తీసుకొని తన పై అధికారులకు నివేదిస్తానని వెళ్లారు. డిసిఓ కార్యాలయం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో పాలకవర్గానికి వ్యతిరేకంగా ఉన్న సభ్యులంతా మీడియాను ఆశ్రయించి తమ ఆవేదనను వెళ్ళబుచ్చారు. దీంతో సంబంధిత పుస్తకాలు పాలకవర్గానికి చేరాయి పాలకవర్గం వైపు ఉన్న సభ్యులంతా తమకు ఏ అన్యాయం జరగలేదని రేజింగ్ కాంట్రాక్టర్ అన్ని విధాలుగా సహకారాలు అందిస్తూ ర్యాంపు నిర్వహణ సజావుగా సాగేలా చూస్తున్నారని "కొన్ని" పత్రికలకు (సూర్య కాదు) ప్రకటనలు ఇచ్చారు. వారి ప్రకటనలు ప్రచురితం కాగానే మరొక వర్గం ఆనంద్ కాలనీ గ్రామంలో సమావేశం నిర్వహించి గిరిజనుల మైన తమకు జరిగిన అన్యాయాన్ని గురించి వివరిస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతూ "అందరు" విలేకరులకు పత్రికా ప్రకటన ఇచ్చారు. ఒకే సొసైటీకి చెందిన సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయి ఒక వర్గం అన్యాయం జరిగిందంటే మరొక వర్గం అబ్బే ఏం లేదంటుండడంతో అసలు భూమిపుత్ర సొసైటీలో ఏం జరుగుతుందో కాక మండల ప్రజలతోపాటు సంబంధిత అధికారులు అయోమయ స్థితిలో ఉన్నారు. దీనికి తోడు మండలానికి చెందిన వాట్సప్ గ్రూపులలో రేసింగ్ కాంట్రాక్టర్ ఇంటి వద్ద డిసిఓ కార్యాలయ ఉద్యోగి విచారణ చేస్తున్న ఏడు నిమిషాల వీడియోతో పాటు మరొక మెసేజ్ కూడా హల్ చల్ అయింది. ఒకే రోజు ఒకే విషయంపై రెండు విభిన్న ప్రకటనలు రావడం మండల ప్రజలను కొంత ఆశ్చర్యానికి గురిచేసిందనే చెప్పవచ్చు. అయితే ఇది జరిగిన నాలుగు రోజుల అనంతరం భూమిపుత్ర సొసైటీకి సంబంధించిన మెజారిటీ సభ్యులు మరోమారు ఆందోళనలు చేపట్టారు. మండల కేంద్రానికి చేరుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తమ పేరిట వచ్చిన ర్యాంపును తాము నడిపించుకూనేందుకు అధికారులు సహకరించాలని కోరుతున్నారు. ఏన్నో ఏళ్ళుగా ర్యాంపులకు యజమానులమైన తమను కూలీ పనులకే పరిమితం చేశారని ఇప్పటికైనా రైజింగ్ కాంట్రాక్టర్ నుండి తమకు విముక్తి కల్పించాలని వేడుకున్నారు. జిల్లా అధికారుల మొదలు స్థానిక అధికారులు వరకు రైజింగ్ కాంట్రాక్టర్ మాటే వింటున్నారు తప్ప తమ గోడు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకొని నిజాలు నిగ్గు తేల్చి గిరిజనులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి



నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం, రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి 24ఐ7 మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హెూం చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు. హైడ్రా, జిహెచ్ఎంసి, మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజి కు తరలించాలని సీఎం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశువులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేక పోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు. లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలలో భారీ వర్షాల వల్ల చెరువులు తెగి పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులు సరఫరా చేయక పోయినప్పటికీ బఫర్ స్టాక్ తో రైతులకు సర్దుబాటు చేశామని అన్నారు. ప్రస్తుతం అందుబాటు లో ఉన్న యూరియాను రైతులకు సరిపడా సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ వరదల నేపథ్యంలో కనెక్టివిటీ దెబ్బ తినకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో వరదల నియంత్రణపై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిలీఫ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్,నీటి పారుదల, మున్సిపల్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే వరద ను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు నీటి పారుదల ప్రాజెక్టులు దెబ్బతినకుండా చూసుకోవాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి ఎంపిడిఓ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ నరసింహా రావు, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, సిపిఓ. ఏ. శ్రీనివాస్, ఇరిగేషన్ ఎస్.ఈ. వెంకటేశ్వర్లు, కల్లూరు ఇరిగేషన్ ఎస్.ఈ. వాసంతి, ఆర్ అండ్ బి. ఈఈ తానేశ్వర్, మిషన్ భగీరథ ఇఇ లు వాణిశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ఆవిర్భావంతో పేద ప్రజలలో వెలుగులు నింపిన మహా నాయకుడు ఎన్టీఆర్..







ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు కష్టాల వలయంలో మగ్గుతున్న క్రమంలో ప్రజా శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కనివిని ఎరుగని రీతిలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరావురావుదని అన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన నందమూరి తారక రామారావు జన్మజన్మలకు గుర్తు ఉంచుకునే పేరని అన్నారు. నేడు ఈ స్థాయికి ఎదగటానికి కారణం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఇరు రాష్ట్రాలలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటు చేసిన తాను పాల్గొనటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి గారైన నందమూరి తారక రామారావు నిత్యం ప్రజా సంక్షేమం కోసమే పాటుపడ్డారని పేద ప్రజల కళ్ళల్లో ఆనందాలు చూడటం కోసం తెలుగుదేశం పార్టీ నావిర్భావం చేసి పేదలకు కూడు గూడు ఏర్పాటుచేసిన నిజమైన ప్రజానాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ 1987వ సంవత్సరంలో మొట్టమొదటిగా పెదవేగి గ్రామంలో పామాయిల్ మొక్కను నాటి నేడు ఏ ప్రాంతంలో పామాయిల్ పంటను విస్తరించేలా చేసిన ఘనత నందమూరి తారక రామారావుకి దక్కుతుందని ఆయన అన్నారు. నేడు పామాయిల్ సాగుతో రైతుల కుటుంబాలు ఆనందంతో ఉంటూ రైతులు కార్లులో తిరుగుతున్నారు అంటే దానికి స్వర్గీయ ఎన్టీఆర్ కారణమన్నారు. ఈ దిశలోనే బూర్గం పహాడ్, అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు భాషకు, తెలుగు ఖ్యాతికి వన్నె తెచ్చిన ప్రజానాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని గిరిజన బడుగు బలహీన వర్గాలకు పక్కా ఇళ్లను నిర్మాణం చేసి రూ 2 లకే కిలో బియ్యాన్ని ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నందమూరి తారకరామారావు మంజూరు చేశారన్నారు. అనంతరం భద్రాచలం సీతారాముల జ్ఞాపికలను అందజేశారు. తొలుత గంగారం సెంటర్ నుండి నాచారం గ్రామం వరకు కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, ఆయిల్ ఫామ్ రైతు అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ నాయకులు కనగాల సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్,తెలుగుదేశం పార్టీ నాయకులు వనమా వాసు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా, మండల నాయకులు రాయల సూరిబాబు, కోఆపరేటివ్ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల దొంగ దొరికేదెన్నడు..?

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా ఒక్కొక్క కుట్టుమిషన్ రూ 10000 అంటే లక్ష 80000 విలువచేసే వస్తువులు మాయం పట్ల ఇంతవరకు ఆచూకీ లభించకపోవడం ఆ విషయాన్ని ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం సర్వత్రా విమర్శలకు దారిస్తుంది.

### బి.అప్పారావు ఎంపీడీవో



నేను రాకముందు మిషన్లు పోయిన అనే విషయం జరిగింది. పాత ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ దానికి సంబంధించిన ఫిర్యాదు స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చారు. దానికి సంబంధించిన కంప్లైంట్ తాలూకా వివరాలను తాను కూడా పరిశీలించానని ఎంపీడీఓ తెలిపారు. దొంగ ఎవరో తెలిస్తే మేమే చర్యలు తీసుకుంటాం కానీ పోలీసులకు ఫిర్యాదు చెయ్యం కదా!!. తమ బాధ్యత ప్రకారం కంప్లైంట్ ఇచ్చామని ఏం జరిగిందో అనేది పోలీస్ వాళ్ళు తెలియజేయాలని పేర్కొన్నారు.

### ఎస్సై యయాతి రాజు -ఎస్హెచ్ఓ



మిషన్లు పోయిన విషయమై కంప్లైంట్ ఇచ్చారని తాము విచారణ అప్పట్లో చేపట్టామని ఎస్సై యయాతి రాజు తెలిపారు. కానీ అది ప్రభుత్వ ఆఫీసులో అనుమానితులు ఎవరో వారిలో వారికే తెలియాలి. క్లుప్తంగా అనుమానితులు ఎవరో తెలియజేయకుండా పోయినవి అని మాత్రమే కంప్లైంట్ ఇచ్చారు. వివరంగా వారు తమకు కంప్లైంట్ ఇస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### కట్రం స్వామి దొర టీడీపీ ఇంచార్జీ



సంఘటన జరిగి సంవత్సరకాలం కావొస్తోంది నిర్లక్షం వైఖరి. పేదప్రజల ఉపయోగార్ధం మంజూరు కాబడిన కుట్టు మిష న్లపై అధికారులు కానీ పోలీసులు కానీ స్పష్టత ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ సొమ్ము దొంగలపాల..? అధికారులపాల..?స్పష్టత ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు.

# గ్రంథ పాలకులు ఘన సన్మానం





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 133వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ గ్రంథాలయంలో వర్గీకరణ సిద్ధాంతమును ప్రవేశపెట్టి పుస్తకాల వర్గీకరణ సులువు తరం చేశారని కొనియాడారు. ఆయన సేవ మరువలేనిదని విద్యార్థిని విద్యార్థులు పాఠకులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రంధా పాలకులు గ్రంథాలయాలకి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవల వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు. వారు అమూల్యమైన సమయాన్ని గ్రంథాలయాల కోసం కేటాయిస్తున్నారని వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గ్రంథాలయంలో పనిచేసిన గ్రంథ పాలకులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్ , గ్రంధపాలకురాలు జి. మణి మృదుల విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ వద్ద నిరసన జయప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** నేడు అంగన్ వాడి సమస్యల కోసం జిల్లా కలెక్టరేట్ ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్ష, కార్యదర్శులు రాయల. ఇందిరా, సంధ్యారాణి లు మంగళవారం పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలోని అంగన్ వాడి సెంటర్ల నుండి ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రానికి రావాలని టీచర్లకు, ఆయాలకు పిలుపునిచ్చారు.

# పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**పాల్వంచ,సూర్య(మేజర్న్యూస్) -** పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన, శుభ్రమైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యమని అందుకోసం ప్రతి పనిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ పాఠశాల ప్రవేశ ద్వారం నుండి డైనింగ్ హాల్ వరకు, అక్కడి నుండి వసతిగృహం వరకు విద్యార్థులు సులభంగా, సురక్షితంగా నడవడానికి అనువుగా పాదచార మార్గం (పాత్వే) నిర్మాణానికి సివిల్ విభాగం అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం అందంగా, ఆహ్లాదకరంగా మారేందుకు చుట్టూ నీడనిచ్చే పెద్ద చెట్లు, వెదురు మొక్కలు నాటడంతో పాటు పండ్ల చెట్లు, ఔషధ మొక్కలను ప్రణాళికబద్ధంగా పెంచాలని సూచించారు. ఈ మొక్కలు విద్యార్థుల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా సంరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. డైనింగ్ హాల్లో విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, వ్యర్థ పదార్థాల సమర్థమైన నిర్వహణ కోసం కంపోస్ట్ పిట్స్ నిర్మాణం, చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడానికి ప్రత్యేక బుట్టలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ సహకారంతో ఇప్పటికే చెత్త బుట్టలను అందుబాటులో ఉంచినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి పెరుగుదల కోసం నిరంతర పరిరక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ సిఎస్ఆర్ విభాగం, సివిల్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నవభారత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలను అరికట్టడం అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) -** జిల్లా పరిధిలో శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ తో కలిసి శిశు మరణాల పర్యవేక్షణ, ప్రతిస్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సంవత్సరం జిల్లాలో నమోదైన 7 శిశు మరణాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా వైద్య అధికారులు, వైద్య నిపుణులు, ఫీల్డ్ సిబ్బంది సమగ్ర సమీక్ష నిర్వహించారు. మరణాలకు గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాణం అమూల్యమని, సమయానికి తీసుకునే జాగ్రత్తలు శిశువుల ప్రాణాలను కాపాడగలవని ఆయన అన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం వరకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు సమయానికి చేయించుకునేలా గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తరచుగా గర్భిణీల ఇళ్లను సందర్శించాలి. రక్తహీనత నివారణకు పౌష్టికాహారం, అవసరమైన మందులు అందేలా చూడాలి. అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారంపై మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు గర్భిణీల రిజిస్ట్రేషన్, ఆరోగ్య వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. హై రిస్క్ గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించాలి. గిరిజన,గుత్తికోయల ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్యం, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నిమోనియా పై అవగాహన కల్పించేందుకు వారికి అర్థమయ్యే విధంగా వీడియోలు, కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. స్థానిక వెదురు వంటి వనరులను వినియోగించి ఆరోగ్య సంరక్షణకు అనువైన వస్తువులు తయారు చేసే శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిశువులకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, దీనిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమలు, వైద్య సేవలు అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా క్షయవ్యాధి (టీబీ) నివారణ,అవగాహన కోసం రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, వైద్య నిపుణులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదనికి వ్యతిరేకంగా పోరాడుదాం

### ఏచూరి కలలను నిజం చేద్దాం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** దేశంలో పెరిగి పోతున్న మతోన్మాదనికి వ్యతిరేకంగా పోరాడుతూ దివంగత సీతారామ్ ఏచరి కలలను నిజం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారామ్ ఏచూరీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నబి మాట్లాడుతూ భారతదేశంలో సోషలిస్టు సమాజం స్థాపన కోసం సీతారాం ఏచూరి చదువు నభ్యసిస్తున్న నాటి నుండే అనేక ఉద్యమాల పోరాటాలు నిర్వహించి దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేదల కోసం, దళిత గిరిజన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారని ఈ దేశ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న మతోన్మాదాన్ని కూకటివేలతో పీకి వేయాలని సీతారాం ఏచూరీ ఈ దేశ ప్రజానీకానికి పిలుపినిచ్చారని ప్రస్తుతం దేశంలో పెరిగి పోతున్న మతోన్మాద నికి వ్యతిరేకంగా వారి స్ఫూర్తితో ఎదుర్కోవాలని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు,కోడెం బోస్, వజ్జ సురేష్, మహమూడ్, సత్యనారాయణ కోరి, భద్రు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### వైద్యాధికారి ప్రియంక.

### పెంట్లం గ్రామంలో వైద్య శిబిరం..





**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక అన్నారు. మండల పరిధిలోని పెంట్లం పంచాయతీ గ్రామంలో మంగళవారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యాధికారి ప్రియంక జ్వర పీడితులనుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. అనంతరం సాధారణ వ్యాధులకు మందుల పంపిణీ చేశారు. అన్నపురెడ్డిపల్లి పెంట్లం ఆశా కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ డ్రై డే పై అవగాహన కల్పించారు. పలుచోట్ల దోమల లార్వాను గుర్తించి పైరత్రం మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు, పూల కుండీలు, కూలర్లు, కొబ్బరి బోండాల చిప్పాలలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దగ్గు, జలుబు, జ్వరం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే స్థానిక ఏఎన్ఎం, ఆశాలను సంప్రదించి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం చేపించుకోవాలని సూచించారు. మహిళా ఆరోగ్యం కోసం ప్రతి ప్రతి మంగళవారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మహిళలకు పలు సమస్యలు ఉంటే పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు మేరకు మందులు వాడాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రకాష్ రావు, లావణ్య, కోటేశ్వరావు, పోన్నారి, ఆశ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## పుస్తక పఠనం మేధోశక్తికి దర్పణం

### ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాదన్ పుట్టినరోజును జాతీయ గ్రంథాల దినోత్సవ కార్యక్రమమును కళాశాల గ్రంథాలయ ఇంచార్జ్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య హాజరై డాక్టర్ రంగరనాదన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మౌఖిక సాహిత్యం, శృతి సాహిత్యం ను గ్రంధ రూపంలో తీసుకురావడం వాటిని భద్రపరచడం ద్వారా ఈ గ్రంథాలయ వ్యవస్థ ఆధునిక సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అక్షర రూపం దాల్చిన ఒక సిరాచుక్క ఒక లక్ష మెదడుల కలయికని, అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధమని,పుస్తక పఠనం మేధోశక్తికి దర్పణం అని ప్రతి పుస్తకం అపురూప,అపూర్వమైన, అమూల్యమైన వారసత్వ సంపదన్నారు. ఒక మనిషి వయస్సు 100 సంవత్సరాలు జీవిస్తాడో లేదో తెలియదు కానీ ,ఒక పుస్తకం యొక్క జీవితకాలం అనంతమని,ఈ సందర్భంగా పుస్తకాల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతిరోజు పుస్తక పఠనం ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ టీ ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వర్ రావు ,పి కృష్ణవేణి, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ జి శేఖర్, టి రాజు ,బి సరిత ,ఎస్ ఈశ్వర్, బి కరుణాకర్, టి శ్రీకాంత్, టి యువకుమార్ మరి విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉండాలి






### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** మహిళల ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధనలో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమం క్రింద అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, దివ్యాంగులు , కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాలలో లేని అర్హులైన గ్రామీణ మహిళలను గుర్తించి, వారిని ఎస్ఇఆర్పి ఆధ్వర్యంలో ఋుణ సౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు, చిన్నతరహా వ్యాపారాల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా, గ్రామీణ సమాజంలో వారి స్థానాన్ని మరింత బలపరచాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అందులో భాగంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధ మహిళలతో 10, 15 మంది సభ్యుల వృద్ధ స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులతో 5, 15 మంది సభ్యుల ప్రత్యేక సంఘాలు, అలాగే 15, 18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలతో 10, 15 మంది సభ్యుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సంఘాల ద్వారా వారికి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాయం, శిక్షణ వంటి సదుపాయాలను అందించి, వారిని సమాజంలో మరింత చురుకుగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ స్థాయి సహాయక సిబ్బంది, సిసి లు, ఏంఎస్ఓబీ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హురాలికి ఈ పథకం గురించి అవగాహన కల్పించడంతో పాటు, సంఘాలలో చేరడానికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో డిఆర్ డిఓ విద్యా చందన, అధనపు డిఆర్ డిఓ నీలేష్, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా,ఎల్ డిఎం రామిరెడ్డి, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి అనిల్, జిఎం జిఐసి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీ లు, ఏంఎస్ఓబీ లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనకబడిన తరగతుల బాలుర డిగ్రీ గురుకుల కళాశాలలో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్, అధ్యాపకులతో కలిసి భారతదేశ గ్రంథాలయ పితామహుడు– స్వాతంత్ర్య సమరయోధుడు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎస్సార్ రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఆయన భారతదేశంలో అకాడమిక్ గ్రంథాలయాలతో పాటు పబ్లిక్ గ్రంథాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అటవీ ఫలాలను నేరుగా జిసిసి డిపోలకే అందిస్తే గిరిజనులకు లాభం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** అడవులలో గిరిజనులు సేకరించే అటవీ ఫలాలను మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా జీసీసీ డిర్ డిపోలకే అందించే విధంగా జిసిసి సిబ్బంది కృషిచేసి వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తే జిసిసి డిఆర్ డిపోలన్నీ లాభాల బాటలో నడుస్తాయని తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. మంగళవారం పాల్వంచలోని జిసిసి కార్యాలయంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి జిసిసి మేనేజర్లు మరియు ఉద్యోగులు, జిసిసి హెల్పర్ల పనితీరుపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసీసీ ద్వారా నడపబడుతున్న పెట్రోల్ పంపులు, డిఆర్ డిపోలు సక్రమంగా నడిచేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, అడవులలో దొరికే ఇప్పపువ్వు, ఇప్పబద్దలు సీజన్ ఉన్నప్పుడే ముమ్మరంగా సేకరించాలని, జిసిసి ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో కమర్షియల్ గా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మార్కెటింగ్ సౌకర్యం విరివిగా ఉన్న పాల్వంచలో ఇటువంటి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా అడవిలో సేకరించే ప్రతి అటవీ ఫలాలు ఇటువంటి కాంప్లెక్స్లో అమ్మకాలు జరుపుకుంటే జిసిసిలు లాభాల బాటలో నడుస్తాయని, ఉద్యోగులకు కూడా వేతనాల పరంగా ఇబ్బందులు ఉండవని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ జీసిసి పరిధిలో నడుస్తున్న డి ఆర్ డిపోలు చాలావరకు మరమ్మత్తులు చేయవలసి ఉన్నాయని, ఇక్కడ పెట్రోల్ పంపు నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని కానీ ఎన్ఓసి ప్రతిపాదనలు రాకపోవడం వలన నిర్మాణం ఆగిపోయిందని, ఇప్పపువ్వు మరియు ఇప్పబద్దల ద్వారా రా మెటీరియల్ అనగా ఇప్ప నూనె తయారు చేయడానికి ఎవరైనా గిరిజనులు ముందుకు వస్తే ఐటీడీఏ ద్వారా నూనె తీసే యంత్రాలు అందించడానికి సహకరిస్తామని, డి ఆర్ డిపోలు, పెట్రోల్ పంపు నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన జీసీసీ చైర్మన్ కు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎం జిసిసి సమ్మయ్య, మేనేజర్ జయరాజ్, రాము, నరసింహారావు, కార్యాలయం ఉద్యోగులు, ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టివేత.

### ఒక వ్యక్తి అరెస్ట్..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్న్యూస్)–** అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని మంగళవారం అన్నపురెడ్డిపల్లి పోలీసులు పట్టుకున్నారు. సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి గోదావరి నది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా టీఎస్ 04 యుడి 8379 లారీలో సుమారు 25 టన్నుల ఇసుకను సత్తుపల్లి, వియం బంజర మీదుగా చంద్రుగొండ వైపు తరలిస్తుండగా గుంపెన బ్రిడ్జి సమీపంలో పట్టుకున్నమన్నారు. ఇసుక లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి, లారీ డ్రైవర్ స్వర్గం పాపారావు ను అరెస్ట్, చేశామన్నారు. లారీ ఓనర్ సాలె రాణి పై కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అధికంగా ఉన్న 237 పాఠశాలల్లో టీచర్ల కొరత రాకుండా చర్యలు**
**-యూ.డి.ఐ.ఎస్.సి పోర్టల్ లో పాఠశాల వివరాలను అప్ డేట్ చేయాలి,-పాఠశాలలో బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి**
**-ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోద పై విద్యా శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులకు సెలవు మంజూరు సమయంలో పాఠాలకు ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల, చదివే విద్యార్థుల పూర్తి వివరాలు ఎఫ్.ఆర్.ఎస్. లో 3 రోజులలో ఎన్ రోల్ చేయాలని అన్నారు. విద్యా శాఖలో ఉపాధ్యాయులకు జారీ చేసిన డిప్యూటేషన్ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో 1600 ప్రభుత్వ పాఠశాలల్లో 65 వేలకు పైగా విద్యార్థులు చదువుతుంటే, వీటిలో 237 పాఠశాలల్లో 56 వేల 300 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ 237 పాఠశాలల్లో ఎక్కడా టీచర్ కొరత రాకుండా చూడాలని, సాంక్షన్ పోస్ట్ లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మండలంలో ఉన్న హెడ్ మాస్టర్ లకు ఎఫ్.ఆర్.ఎస్. లో ఉన్న సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయితే రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎఫ్.ఆర్.ఎస్. 77 శాతం ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది పని తీరు మెరుగు పర్చుకోవాలని అన్నారు. 3 నెలల సమయంలో పని తీరు రివ్యూ చేయడం జరుగుతుందని, మంచి ఫలితాలు రాని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. యూ.డి.ఐ.ఎస్.సి. పోర్టల్ లో పాఠశాల సంబంధించి వివరాలను 15 రోజుల్లో అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్ ఆపరేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మెరిట్ విద్యార్థులను పీఎంశ్రీ ఫీల్డ్ విజిట్ క్రింద స్పేస్ స్టేషన్ తీసుకొని వెళ్ళేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలల్లో ఒక రోజు బ్యాగ్ లెస్ డే గా పెట్టాలని, ఆ రోజు పిల్లలతో గ్రూప్ డిస్కషన్, డిబేట్, క్రీడలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లతో చెలగాటం వద్దు

**-సెల్ఫీలతో ప్రాణాల మీదకు తెచ్చుకోకండి**
**-అతిక్రమించినసో ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తప్పవు**
**కూసుమంచి పోలీస్ శాఖ హెచ్చరిక...**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండలంలోని పాలేరు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం దాటి పోవడంతో 24 ఆటోమేటిక్ గేట్లు తెరుచుకొని అలుగు పడుతున్న దృశ్యాలను అక్కడికి వచ్చిన కొందరు పాదచారులు సెల్ఫీలు దిగుతున్నారు. సెల్ఫీల దిగుతూ తమ ప్రాణాలు పోగొట్టుకోవద్దని పాలేరు జలాశయం అలుగు ప్రాంతం అలుగు పారే ప్రాంతాల్లో ప్రమాదకర స్థలాలలో సెల్ఫీలు నిషేధించడం జరిగిందనీ ఇట్టి విషయంలో ఎవరైనా అతిక్రమించినచో చట్టరీత్యా చర్యలు తప్పవని కూసుమంచి పోలీస్ లు హెచ్చరించారు. పాలేరు జలాశయంను పరిశీలించిన వారిలో ఇరిగేషన్ శాఖ ఎస్సీ మంగళపూడి వెంకటేశ్వర్లు, రత్నకుమారి, కూసుమంచి ఏ సి పి తిరుపతిరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ ఎస్సై నాగరాజు, వ్యవసాయ శాఖ అధికారులు వాణి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ గా కొరకొప్పు డేవిడ్ నియామకం



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
సారధి నగర్ గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన కొరకొప్పు డేవిడ్ ను తెలంగాణ దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం సూచన మేరకు తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ నియమిస్తూ నియామక పత్రాన్ని మామిల్లగూడెం ఆఫీసులో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ నకిరికంటి సంజీవరావు అందజేశారు . భారత రాజ్యాంగాన్ని రక్షించడమే ఈ సంఘము ముఖ్య ఉద్దేశమన్నారు . ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ డేవిడ్ మాట్లాడుతూ గతంలో ఆర్టిఐ జిల్లా కన్వీనర్ గా పనిచేశారని వారు చేసిన పలు సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందని , తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . వీరితోపాటు జిల్లా కో కన్వీనర్ గా అజ్మీర శ్రీకాంత్ ను నియమించడం జరిగిందని తెలిపారు . ఎటువంటి బలోపేతాలకు లొంగకుండా తెలంగాణ దళిత సంక్షేమ సంఘం కొరకే శక్తి వంచన లేకుండా పనిచేసే సంఘాని బలోపేతం చేసి మరింత ముందుకు తీసుకెళ్తున్నారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బద్రు నాయక్ , బహుజన నాయకులు రవిచంద్ర నాయక్ , కిషన్ నాయక్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన జర్నలిస్టులకు టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) సంతాపం

**-అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాలి**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఇజ్రాయిల్ సైనిక దాడుల్లో మరణించిన జర్నలిస్టుల కుటీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఘనంగా నివాలులు అర్పించారు.ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం రాత్రి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ...పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష దాడులను అలాగే ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధ ఖండ వల్ల పాలస్తీనాలోని పసిపిల్లలు సైతం మరణిస్తున్నారు.ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నప్పటికి దాడులను ఇజ్రాయిలు నిలుపుదల చేయడం లేదు.పాలస్తీనాను అక్రమించుకోవాలనే యుద్ధ కాంక్షతో యుద్ధం చేస్తోందని వారు విమర్శించారు.ఇజ్రాయిల్ బాంబు దాడుల్లో హాస్పిటల్,పాఠశాలలు ధ్వంసమయ్యాయి.అక్కడి ప్రజానీకానికి తిండి కాదు కదా..త్రాగేందుకు మంచినీళ్లు కూడా దొరకడం లేదు.ఈ వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు కవరేజ్ చేస్తూ జర్నలిస్టులు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వార్తల కవరేజ్ చేస్తున్నారు.వాస్తవాలు ప్రపంచానికి తెలియజేస్తున్నారనే ఆగ్రహంతో పాలస్తీనా లోని జర్నలిస్టుల శిభిరంపై ఇజ్రాయిల్ బాంబులతో దాడి చేయడంతో ఇప్పటి వరకు 200 ల మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు.ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుని,విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు ఇజ్రాయిల్ సైన్యం నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ జర్నలిస్టులు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ టివి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు,జిల్లా నాయకులు వెంకటకృష్ణ, నల్లమోతు శ్రీనివాస్, మోహన్, శేఖర్, , పులి శ్రీను, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి(కారేపల్లి)లో సీతారాం ఏచూరి జయంతి..

**-సిపిఎం ఉద్యమ మార్గదర్శి ఏచూరి**



**సింగరేణి(కారేపల్లి ఆగష్టు 12)-**అమరజీవి సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతిని మంగళవారం కారేపల్లి లోని భాగం రామనర్సయ్య భవన్లో నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ నాయకులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో కారేపల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ సీపీఐ(ఎం), కమ్యూనిస్టు ఉద్యమాన్ని భారతదేశ నలుదిశల విస్తరింపజేసినాడన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయించడంలో కీలక పాత్ర పోషించిన మేధావి అని కొనియాడారు. బీజేపీ అధికారం కోసం భారత జాతిని కులాలు, మతాలుగా విభజిస్తూ ఉన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. మతోన్మాద శక్తులకు ఎదుర్కొవటానికి ఇండియా కూటమికి రూపు రేఖలు దిద్దిన మార్గదర్శి ఏచారి అని అన్నారు. ప్రజలను చైతన్యపరిచి మతోన్మాద శక్తులు, ప్రజా సమస్యలపై పోరాటాలు నెరపటమే ఏచూరి కి ఇచ్చే నివాళ్లు ఆని అన్నారు. ఈకార్యక్రమంలో మున్నా, మోహన్ రావు, కుమార్, కృష్ణ, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో జీళ్ళచెరువు

-అర్ధరాత్రి వరద బీభత్సం..
-పరవళ్ళు తొక్కిన చెరువులు.. చెరువుకు గండి పెట్టిన కాంగ్రెస్ నాయకులు , -రహదారులపై పారుతున్న వరద నీరు.. రాకపోకలు బంద్
-జలమయమైన ఇండ్లు..తీవ్ర ఇబ్బందులు పడిన నిరుపేదలు
-నీటి పాలైన పంటలు.. పంటలను పరిశీలించిన అగ్రికల్చర్ అధికారులు



పాలేరు ఆర్సి సూర్య మేజర్ న్యూస్...

మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో వర్షం అర్ధరాత్రి బీభత్సం సృష్టించింది. సోమవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. రాత్రి 11గంటలకు ప్రారంభమైన అతి భారీ వర్షం రాత్రి ఒంటిగంట వరకు విరామం దంచి కొట్టింది. దీంతో గ్రామంలోని ఊరచెరువు(పెద్ద చెరువు)కు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అలుగు పొంగి పోర్లుతుంది. ఎప్పుడూ లేనంతగా సోమవారం అర్ధరాత్రి కురిసిన కుండపోత వర్షానికి ఎగువ నుంచి భారీగా వరద చెరువుకు వచ్చి చేరడంతో అతి పెద్ద చెరువు అయిన ఊరు చెరువు అలుగు పొంగిపోర్లుతుంది. దీంతో గ్రామస్థులు అలుగు వద్దకు చేరుకుని తిలకిస్తున్నారు. అయితే ఈ ఏడాదిలో వారం వ్యవధిలో అలుగు పారుతుండటం ఇది రెండవ సారి కావడం గమనర్హం.

**జలదిగ్బంధంలో ఇండ్లు**

జీళ్ళచెరువు గ్రామంలో అతి భారీ వర్షం కురవడంతో వరద దాటికి ఇండ్లన్ని జలమయం అయ్యాయి. ముఖ్యంగా మందుల బజార్ లో సుమారు 10ఇండ్లు నీట మునిగాయి. చెరువు నిండి వెనక్కి నేట్టడంతో మందుల బజార్ పూర్తిగా నీటమునిగాయి. దీంతో అర్ధరాత్రి నిరుపేదలు గగ్గొలుపెట్టారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, స్థానిక యువకులు నీటమునిగిన ఇండ్లలో నుంచి స్థానికులను బయటకు సేఫ్ ప్లెస్ కు తరలించారు. బట్టలు, బియ్యం, సామాగ్రి మొత్తం నీటమునిగాయి. అలాగే ఎస్సీ కాలనీలో ఎగువ నుంచి వచ్చే వరద ఎస్సీ కాలనీలోకి రావడంతో సుమారు 10ఇండ్లు పూర్తిగా జలమైయ్యాయి. వారంతా రేయ్యంభవళ్ళు నీళ్ళు ఎత్తిపోసుకున్నారు. అలాగే వంఢ్రంగి బజార్ లో రెండు ఇండ్లు నీట మునిగాయి. గ్రామంలో మొత్తం 40 ఇండ్ల వరకు నీట మునిగాయి.

**ఉధృతంగా ప్రవహిస్తున్న అలుగులు.. రాకపోకలు బంద్**

జీళ్ళచెరువు గ్రామంలో ఊరచెరువు, కొండలమ్మ చెరువు అలుగు పై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో జీళ్ళచెరువు -చేగొమ్మ, జీళ్ళచెరువు- కొండాపురం రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పంచాయతీ కార్యదర్శి రాజేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగు ప్రాంతంలో ప్రజలు ఎవరు రోడ్డు దాటకుండా తమ సిబ్బందిని ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలు రోడ్డు దాటకుండా పంచాయతీ ట్రాక్టర్లను అడ్డుగా ఏర్పాటు చేశారు. పోలీసులు, ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షణ చేశారు.

**చెరువుకు గండి పెట్టిన ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు**

ఎగువ నుంచి భారీగా వరద జీళ్ళచెరువు ఊరచెరువుకు వస్తుండటంతో కట్ట తెగే అవకాశం ఏర్పడింది. చెరువు కట్టను కాపాడేందుకు గాను





స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరిక మేరకు ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో అలుగు సమీపంలో కట్టకు గండిపెట్టి నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో నీటి ఉధృతి తగ్గుముఖం పట్టింది. ఇరిగేషన్ డీఈ రత్నకుమారి, ఎంపీడీవో రామచంద్రరావు చెరువును పరిశీలించారు.

**గ్రామంలో నిల్వ ఉన్న నీటిని తొలగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

గ్రామంలో ఆయా కాలనీలో నిల్వ ఉన్న వరద నీటిని జేసీబీ సహాయంతో పూడిక తీసీ నిల్వ ఉన్న నీటిని తొలగించారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పూడిక తీశారు. జలమయమైన పంటపోలాలు..జీళ్ళచెరువు గ్రామంలోని రెండు చెరువుల అలుగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పంట పోలాలు నీట మునిగాయి. రెండు చెరువులు కిందా సుమారు 100 ఎకరాలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు చేబుతున్నారు.

జలమయమైన పంట పోలాలను అగ్రికల్చర్ జిల్లా అధికారి పుల్లయ్య, ఏడీఏ శ్రీనివాస్, ఏఓ రామడుగు వాణి, ఏఈవో రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. రైతులకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



స్థానిక 46వ డివిజన్ పరిధి లోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులైన బానోతు మంగమ్మ కు 35,500/- మిడిదొడ్డి రాజయ్యకు 37,500/-, కొంగర శ్రీశైలం కు 20,000/- , సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ గారు వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారి సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 3 చెక్కులకు కలిపి రూ.ఎ93,000/- మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు గారు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర %బాదీజ% అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు జెట్ట కృష్ణయ్య శనిగరం ఉప్పలయ్య బాల్దే నాగేశ్వరరావు మరాఠి బీరేష్ ఎమ్మే రామకృష్ణ ఊటుకూరి ఆంజనేయులు మోటె నరసయ్య భైరోజు సంతోష్ మిడిదొడ్డి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి అని అధికారులు జెసిబి , ప్రోక్లైన్లు లతో వచ్చి శుభ్రం చేస్తుండగా అడ్డగించిన ప్రజలు

### - కరెంట్ , నీళ్లు ఇవ్వాలని వినోబా నవోదయ కాలనీ పేద ప్రజలు కోరారు

ఖమ్మం, సూర్య అర్బన్ న్యూస్ అర్బన్



మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా నవోదయ కాలనీ పేదలు గత 12 ఏళ్లుగా భూదాన భూమిలో ఇళ్ల స్థలాల పోరాటం చేసి 100 గజాల ఇంటి స్థలానికి ప్రొసీడింగ్స్ , ఇంటి నెంబర్ సాధించుకుని జీవనం కొనసాగిస్తున్నారు . కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మా కాలనీకి కరెంటు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న మా పేదల బాధలు అధికారులకు కనిపించడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ భూమి ఎ . 62.07 కుంటల భూమికి హైదరాబాద్ హైకోర్టు వారి నుండి మంచినీరు , కరెంటు ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేసినప్పటికీ అమలుకు నోచుకోక కరెంటు లేక చీకటిలో జీవనం కొనసాగిస్తున్నారు . ఇదే భూమిలో కస్తూర్బా గాంధీ బాలబాలికల హాస్టల్ ఏర్పాటు చేసి ఉన్నది.అలాగే ఈ భూమిలో మంచినీళ్ల కొరకు ట్యాంక్ సుమారు ఎకరం భూమిలో నిర్మాణం చేపట్టారు.ఇవి రెండు కూడా భూదాన భూమిలోనే ఉన్నవి . ఈ భూమిలో కొంతమంది రియల్ ఎస్టేట్ కబ్జాదారులు భూములను ఆక్రమించిన దానిపై లోయర్ ఖమ్మం కోర్టులో "స్టేటస్కో"అలాగే 62 ఎకరాల ఏడుకుంటల భూమిలో కొంత భూమిలో



ఇళ్ల నిర్మాణం జరిగి,మిగిలిన ఖాళీగా ఉన్న భూమిపై హైకోర్టు నుండి స్టేటస్కో అమలులో ఉంది ఇలా ఉండగానే సాయంత్రం మూడు గంటల సమయంలో వినోబా నవోదయ కాలనీకి రెవెన్యూ పోలీసు వారు ఆ స్థలంలోకి వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని జెసిబిలు , ప్రోక్లైన్లు తో వచ్చి శుభ్రం చేయాలని చేస్తున్న క్రమంలో అక్కడి స్థానిక వినోబా నవోదయ కాలనీ ప్రజలు అడ్డుకొని ఈ మంచినీళ్ల ట్యాంక్ మా భూదాన భూమిలోనే ఉన్నది కావున మా కాలనీ ప్రజలకు మంచినీళ్లు అందించాలని వచ్చిన అధికారులను డిమాండ్ చేశారు .

## పాలేరు జలాశయంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం....

పాలేరు ఆర్సి సూర్య మేజర్ న్యూస్.



పాలేరు జలశయంలో పై నుండి గుర్తుతెలియని మృతదేహం కొట్టుకొని వచ్చినట్లు కూసుమంచి ఎస్ఐ నాగరాజు మంగళవారం మీడియా తో అన్నారు కాగా మృతుడి వయస్సు సుమారుగా 42 నుండి 45 సంవత్సరాలు వరకు ఉంటుందని మృతదేహాన్ని నేలకొండపల్లి తరలించి అక్కడ ప్రభుత్వ దావకాన మార్చురీలో ఉంచినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. గుర్తుపట్టినవారు ఎస్సై 8712659133, సీఐ8712659132, నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.



మున్సిపల్ ఉద్యోగుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ తో చర్చిస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మరియు జిల్లా కార్యవర్గం

# ఈనెల 14న జరిగే యాదవ రెజింగ్ లా రాజ్ కలశ యాత్రను జయప్రదం చేయండి

**-మేకల మల్లిబాబు యాదవ్**
**- యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన యాదవ రెజింగ్ లా కలశ యాత్ర ఈనెల 13వ తారీకు ఖమ్మం జిల్లాలోకి చేరుకుంటుందని, 14వ తారీఖు గురువారం నాడు ఎన్టీఆర్ సర్కిల్, ఖమ్మం నుండి యాత్ర బయలుదేరుతుందని, పెద్ద ఎత్తున యాదవులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం నాడు జరిగిన మండల యాదవ నాయకుల ముఖ్య సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ రెజింగ్ లా కలశ యాత్ర 13వ తారీకు సూర్యాపేట నుండి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుందని, నాయకన్ గూడెం, కూసుమంచి, తల్లంపాడు మీదుగా ఖమ్మం చేరుకుని, ఖమ్మంలో భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టి, 14వ తారీఖున ఎన్టీఆర్ సర్కిల్ నుండి రఘునాథపాలెం మండలం బల్లేపల్లి, మంచుకొండ, బూడిదంపాడు, కామేపల్లి మండలం పండితాపురం, ముచ్చర్ల %ఇ% రోడ్డు, కొత్త లింగాల , గోవింద్రాల పొన్నెకల్లు మీదుగా మహ-బాద్ జిల్లా దోర్నకల్ కు చేరుకుంటుందని రూట్ మ్యాప్ ను వివరించారు. ఈ యాత్ర కార్యక్రమంలో మండలాల నుండి పెద్ద ఎత్తున యాదవులు కోలాట నృత్యాలతో, మన సంస్కృతి సాంప్రదాయాన్ని చాటుకుంటూ యాత్రలో పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ తెలిపారు. దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలు బీసీలలో అధిక జనాభా కలిగిన యాదవులను, యాదవుల త్యాగాలను, బలిదానాలను విస్మరిస్తున్నాయని, దానిలో భాగంగా 1962 - 65 వరకు జరిగిన భారత్ చైనా యుద్ధంలో అహీర్



రెజిమెంట్ ( యాదవ రెజిమెంట్ ) తరపున యాదవులు పాల్గొని చైనా వారిని దీటుగా ఎదుర్కొని, భారత భూభాగాన్ని ఆక్రమించుకుండా అడ్డుకోవడం జరిగిందని, ఈ యుద్ధంలో 114 మంది యాదవులు ప్రాణత్యాగం చేశారని, ఆ త్యాగాలకు గుర్తింపు లేకుండా, అంతేకాకుండా ఆ రెజిమెంట్ ను రద్దు చేయడం జరిగిందని, దీనికి నిరసనగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న బీహార్ లోని పాట్నా నుండి భారీ ఎత్తున అన్ని రాష్ట్రాల గుండా లక్ష కిలోమీటర్లు యాత్ర కార్యక్రమం నిర్వహించబడిందని, దీనివలన అన్ని రాష్ట్రాలలోని యాదవులు చైతన్యం కూడా జరుగుతుందని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల యాదవ సంఘం నాయకులు జక్కుల బ్రహ్మయ్య, మంద నాగేశ్వరరావు, మేకల అశోక్, ఎర్రగడ్డ చంద్రయ్య చింతల వెంకయ్య, అరి పిన్ని అశోక్,మేకల మహేష్ బాబు, అరవ లాల్ కృష్ణ అల్లిక బక్కయ్య, కేతబోయిన రాంబాబు సత్తి వీరబాబు, చింతల చిన్న వెంకయ్య అర్వ సత్యం అర్వ బాబు,అర్వ సోమయ్య,కేతబోయిన వెంకటేశ్వర్లు,పొన్నెకల్ వెంకన్న, అర్వ నాగరాజు,కంపసాటి ఉపేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పోడు సాగు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవు

**- ఆకస్మిక తనిఖీ చేసిన అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి డివిజన్ పరిధిలోని స్థానిక రేంజ్ కార్యాలయం మరియు చంద్రయ్యపాలెం గ్రామాన్ని ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ( ఐ ఫ్ ఎస్) మంగళవారం నాడు ఆకస్మిక తనిఖీ చేసినారు. వారు సందర్శించిన వాటిలో మొదటగా సత్తుపల్లి రేంజ్ కార్యాలయం ,నివాస సదుపాయాలను పరిశీలించి సిబ్బంది క్వార్టర్స్, గెస్ట్ హౌస్ నిర్వహణ పనులను సమీక్షించారు. వాహన పార్కింగ్ ప్రదేశాన్ని మరింత సౌకర్యవంతంగా అభివృద్ధి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. చంద్రయ్యపాలెం గ్రామ ఏం పి పి పాఠశాల , అంగన్వాడీ పరిశీలించి విద్యార్థుల సౌకర్యాలు, పర్యావరణ అవగాహన కార్యక్రమాలు, పాఠశాల ప్రాంగణంలో వృక్షార్పణ పనులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం అటవీ సంరక్షణ, అక్రమ తవ్వకాల నివారణ, వన్యప్రాణి రక్షణ, గ్రామ అటవీ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. అడవిలో అక్రమ పోడు సాగు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ రహదారి మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వి ఎస్ ఎస్ సభ్యుల ఆర్థికాభివృద్ధి కోసం




పశుపోషణ (గేదెలు, మేకలు), తేనెటీగ పెంపకం, ట్రాక్టర్, ఆటో వంటి వనరులు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించి, డాక్టర్ ప్రతిరోజూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదాల నివారణ, మానిటరింగ్ వ్యవస్థ, పహారా సిబ్బంది సౌకర్యాలను పరిశీలించి, అవసరమైన మెరుగుదలలపై సూచనలు ఇచ్చారు. స్థానిక టింబర్ డిపో తనిఖీ చేసి దుంగల నిల్వ, రవాణా, భద్రతా చర్యలను సమీక్షించారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న మీటింగ్ హాల్ నాణ్యత, సదుపాయాలు, భవిష్యత్ వినియోగంపై మార్గదర్శకాలు అందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

**- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటి గులాబీ జెండా ఎగరవేయాలని మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మధిర ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు అధ్యక్షతన ఆ పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ కార్యకర్తలను కోరారు.



కేంద్రంలో అధికా రంలో ఉన్న బిజెపికి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్కు 42% బీసీ రిజర్వేషన్లపై చిత్త శుద్ధి లేదని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గులాబీ శ్రేణులు అందరికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మొదుగుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండల కార్మిక సంఘం అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండల నాయ కులు వేమూరి ప్రసాద్, కాకాని శ్రీను, పారా ప్రసాద్, షేక్ హుస్సేన్, కొనకంచి నాగరాజు, గద్దల వెంకటేశ్వర్లు, దొప్ప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక (ఏఐటీయూసీ)

**కల్లూరు ఆగస్ట్12(సూర్య న్యూస్)**




కల్లూరు నూతన మున్సిపాలిటీ కార్మిక సంఘం ఏఐటియుసి కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఊడలకృష్ణ, ఉపాధ్యక్షులుగా గొల్లమండల యశోద, ప్రధాన కార్యదర్శిగా వజ్రేశ్మయ,కార్యదర్శిగా చింతపల్లి శ్రీను, కోశాధికారిగా ఖమ్మంపాటి ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా సుధాకర్, ప్రవీణ్ ,అంజలి, మరియమ్మ, రాంబాబు మరో 9 మంది తోపాటు సలహాదారునిగా దామాల దయాకర్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అధ్యక్ష కార్యదర్శులు ప్రధాన కమిటీ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ

**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ డివిజన్లో గణపారపు ఉమా, ఉపేందర్ అనారోగ్య కారణాల వలన కార్పొరేట్ వైద్యం నిమిత్తం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫార్సు మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు.దయాకర్ రెడ్డి సహకారంతో 60 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్,వెంపటి రవి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి,ఎర్ర.శేఖర్ రెడ్డి,కళ్లెం.శేష్ రెడ్డి, వెంపటి వెంకన్న, అప్పలనేని రాము, రమేష్, రంజిత్ నాయక్,అశోక్ రెడ్డి, కేశిరెడ్డి. సురేష్ రెడ్డి తదితరుల తదితరులు పాల్గొన్నారు. పేదల పక్షాన పోరాడేది, పార్టీలకు అతీతంగా పనిచేసేది, కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు మరియు నిరుపేదలకు ఎప్పుడూ అందుబాటులో ముందుంటుందని వారు అన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు సాగుచేస్తున్న పంటలకు నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం బోనకల్ గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు.

రైతులతో పంట నష్ట అంచనాను అడిగి తెలుసుకున్నారు. పత్తి, వరి పంటలు అకాల వర్షంతో నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను సత్వరమే ఆదుకొని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయాలని అన్నారు. ఈ సంవత్సరం రుతుపవనాలు సకాలంలో వచ్చి వ్యవసాయానికి అనువుగా ఉందని సంతోషించే లోపే, అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, బిఆర్ఎస్ మండల నాయకులు యార్లగడ్డ రమేష్, రైతులు మరీదు నాగేశ్వరరావు, మంద రాము తదితరులున్నారు.

# భారీ వృక్షాలు,చెట్లను కాపాడుకుందాం- ఎంపీడీఓ రవి

-కలెక్టర్ ఆదేశాలతో సర్విస్ టూ వనదేవత ప్రత్యేక కార్యక్రమం

-రహదారి వెంట చెట్లకు కట్టిన ప్రకటనా హోర్డింగ్ ల తొలగింపు





జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)-

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రారంభమైన వినోభా నగర్ గ్రామం నుంచి జూలూరుపాడు మండల పరిధి ముగింపు కొమ్ముగూడెం గ్రామం వరకు ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు, చెట్లకు వివిధ కంపెనీల పత్తి,మిరప విత్తనాల సంస్థలు ఏర్పాటు చేసిన ప్రకటనా హోర్డింగులను మంగళవారం జూలూరుపాడు ఎంపిడిఓ తాళ్లూరి రవి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఎంపీడీఓ రవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రహదారుల వెంట చెట్లకు ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించడం జరిగిందన్నారు. వివిధ కంపెనీల వారు ప్రచారం కొరకు రహదారుల వెంట ఉన్న భారీ వృక్షాలకు ఇనుప తీగలు కట్టడం,మేకులు కొట్టడం చేస్తున్నారని,ఈ చర్య వల్ల చెట్ల పెరుగుదలకు ఆటంకం కలుగు తోందని తెలిపారు. చెట్లకు ఇనుప తీగలు కట్టిన ప్రదేశంలో గాట్లుగా ఏర్పడి ఎదుగుదల నశించి బలమైన గాలులకు చెట్లు విరిగి పడి ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. చెట్లకు భారీ ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల గాలులకు రోడ్డుపై ప్రయాణించే వాహనదారులపై పడి ప్రమాదాల బారిన పడుతున్నారని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అడ్డుకట్ట వేసేందుకు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సర్విస్ టూ వనదేవత అనే ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకున్నారని ఎంపీడీఓ రవి పేర్కొన్నారు. సర్విసు టూ వనదేవత కార్యక్రమం ద్వారా భారీ వృక్షాలు,చెట్లను కాపాడే ప్రయత్నం చేస్తున్నామని, కలెక్టర్ ఆదేశాలతో చెట్లకు ఉన్న తీగలు,మేకులు తొలగించడం జరుగుతుందన్నారు. జూలూరుపాడు మండల అధికార యంత్రాంగం మండల పరిధిలోని రహదారుల వెంట చెట్లకు ఉన్న ప్రకటన బోర్డులు, తీగలు, మేకులు తొలగిస్తున్నారని రవి తెలిపారు. ఈ ప్రక్రియను మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో నిర్వహించి రెండు రోజుల్లో పూర్తి చేయ్యాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సహకరించకుండా వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ రవి హెచ్చరించారు. భారీ వృక్షాలు,చెట్లను కాపాడుకోవాలని, తద్వారా స్వచ్ఛమైన గాలి దొరుకుతుందని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రవి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని కోరారు. పంచాయతీల పరిధిలో రోడ్లకు ఇరువైపులా ఉన్న వృక్షాలపై పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది నిరంతరం పరిశీలించాలని ఎంపీడీఓ ఆదేశించారు.

# జిల్లా జడ్జి వసంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-

కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రవీణ్ కుమార్ భద్రాద్రి జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించిన జడ్జి వసంత్ పాటిల్ ప్రమాదాల నివారణ, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన పలు అంశాలపై ఎస్సై ప్రవీణ్ కుమార్ తో చర్చించారు.

# వరద నివారణకు ముందస్తు చర్యలు...

– ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆల శ్రీనివాసరెడ్డి, ఖమ్మం రూరల్ తాసిల్దార్ రాంప్రసాద్.





ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మున్నేరు పరివాహక మరియు సమస్త ప్రజనికానికి తెలియజేయునది ఏమనగా, జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం వాన మరియు వరదల వలన ఏర్పడు ఆపదల సహాయ నిమిత్తం ఏదులపురం మున్సిపాలిటీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ తో (24 /7 కంట్రోల్ నెంబర్ 9515685414) మరియు తాసిల్దార్ ఖమ్మం రూరల్ వారి కంట్రోల్ నంబర్ (8331930583 )లను ఏర్పాటు చేయనైనది . కనుక ఏదులాపురం పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఈ వర్షాకాలం రోజులలో వచ్చు విపత్కాల పరిస్థితులకు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండే విధంగా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త కోసం గజ ఈత గాళను, తేపలను, టార్చ్ లను మరియు హెచ్చరికల కోసం మైకులను, ఆపదలో ఆదుకొనే నిమిత్తం ప్రత్యేక వాహనము ల కూడిన టీములను ఏర్పాటు చేయనైనది. ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్స్ కూడా అవసరానీ బట్టి ఉపయోగించుకుంటాం. మొత్తం ఏదులపురం మున్సిపాలిటీ లోని 12 వార్డులను వరద ముంపు ప్రాంతాలుగా గుర్తించి వాటికి సెక్టోరల్ ఆఫీసర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, వార్డ్ ఆఫీసర్స్ తో టీములను ఏర్పాటు చేయనైనది. (6) పునరావాస కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనైనది. మరియు ముఖ్యంగా పుకారులను నమ్మకుండా మీ అనుమానాలను ప్రభుత్వం వారు కల్పించిన పై కంట్రోల్ నెంబర్స్ కి కాల్ చేసి నివృత్తి చేసుకోవలసినదిగా ఖమ్మం రూరల్ తాసిల్దార్ మరియు కమిషనర్ ఏదులాపురం మున్సిపాలిటీ తెలియ చేస్తున్నారు.

# గిరిజనుల సంప్రదాయాలకు కట్టుబాట్లకు ప్రాధాన్యత కల్పించాలి

-డాక్టర్ రమ్య..





భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)–

ఏజెన్సీ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు అంతరించిపోకుండా నేటి యువతరం తెలుసుకునే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ క్రమంలో రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను అమెరికాలో స్థిరపడ్డ వైద్య ఆరోగ్యశాఖ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమ్య అభినందించారు. డాక్టర్ రమ్య, భర్త రామ్, కుమార్తె రూప. ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల కళాఖండాలను తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. తాను స్వతగా హైదరాబాదులో నివాసముంటు 15వ ఏటనే హైదరాబాదు నుండి అమెరికా వెళ్లి సెటిల్ అయ్యాయనని, అమెరికాలో కోవెల కళానిధి కూచిపూడి సంస్థను స్థాపించి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను భరతనాట్యంను అమెరికాలో ఉన్న ప్రజలకు శిక్షణ ఇచ్చి మన సాంప్రదాయాన్ని అంతరించిపోకుండా కాపాడుతున్నానని తెలియజేశారు. అమెరికా నుండి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి రావడం జరిగిందని స్వామివారి దర్శనం అయిన తర్వాత కొత్తగా గిరిజన మ్యూజియం ఉందని తెలుసుకొని మ్యూజియం సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అభినందించారు. అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, గిరిజన వంటకాలు రాగితో చేసిన ఇడ్లీ వట్టివేరు పచ్చడి, ఇప్పపువ్వు లడ్డులు, మిల్లెట్ బిస్కెట్లు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. గిరిజన మహిళలు మన సంస్కృతిని అంతరించిపోకుండా కాపాడుకోవాలని అలాగే మహిళలందరూ పరిశుభ్రతను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ రమ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, నిర్వాహకులు మాధవి, రుక్మిణి, జైపాల్ రెడ్డి, సుధారాణి, సీతారామలక్ష్మి, కమల, కృష్ణవేణి, రమాదేవి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

గంగదేవిపాడు గ్రామంలో విషాదం నెలకుంది. పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య కు పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన దంతనపల్లి నాగరాజు (25)మంగళవారం మధ్యాహ్న సమయంలో పురుగు మందు తాగి తన ఇంటి నుండి తన మిత్రుడుకి ఫోన్ ద్వారా పురుగు మందు తాగి చనిపోతున్నాను అని తెలపడంతో వెంటనే మృతుడు ఇంటికి వెళ్లిగా వాంతులు చేసుకుంటున్న మృతుడిని ద్విచక్ర వాహనంపై పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడు పెట్రోల్ బంకులు పనిచేస్తుంటాడు. ఆత్మహత్యకు గల కారణాలు పూర్తి స్థాయిలో తెలియరాలేదు. లేదు. ప్రేమ వ్యవహారం అయి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# నర్సింగ్ కళాశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :

మండల పరిధిలోని కిష్టారం గ్రామం వద్ద గల ప్రభుత్వ జూనియర్ నర్సింగ్ కాలేజీ విద్యార్థినలకు ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పుస్తకాలను అందజేశారు. అనంతరం మట్టా దంపతులు ఇటీవల నర్సింగ్ కోర్స్ పరీక్ష ఫలితాలలో 94% సాధించిన సందర్భంగా నర్సింగ్ విద్యార్థినలను , ప్రిన్సిపాల్ ని, ఉపాధ్యాయులను అభినందించినారు . ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను అందరూ కలిసి కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# భాదితులకు భరోసాగా సఖి కేంద్రాలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-మహిళల రక్షణకు మరింత చేరువుగా సఖి వన్ స్టాప్ సెంటర్లు**
**-అన్యాయానికి గురైనా మహిళలు తక్షణ సాయం కోసం హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలి**
**-ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, షీ టీమ్, భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో): సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పించాలని, అన్యాయానికి గురైన బాధితులకు అండగా భరోసా కేంద్రాలు రక్షణ కల్పిస్తాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, వన్ స్టాప్ సెంటర్, షీ టీమ్, భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భరోసా, సఖి కేంద్రాలలోని న్యాయ సలహా, మెడికల్, చిన్నారుల, కౌన్సెలింగ్ స్టేట్మెంట్ రికార్డింగ్ చేయు గదులను, రిజిస్టర్ రికార్డ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించిన వారి వివరాలను, బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని, సెంటర్ నిర్వాహణ తీరును కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటివరకు 2338 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కి వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు సమకూర్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళల రక్షణ, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్లు దోహదపడుతున్నాయని అన్నారు. హింసకు గురైన మహిళలు, యువతులకు ఒకే చోట వైద్య, పోలీసు, న్యాయ సహాయం అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైతే తాత్కాలిక వసతి కల్పించడం సఖి సెంటర్లలో చేస్తున్నామని తెలిపారు. గృహహింస, వరకట్న వేధింపులు, పని చేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా తదితర సమస్యలను ఎదుర్కొనే




మహిళలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అన్యాయానికి గురైనా మహిళలకు ఏ సమస్య వచ్చినా నేరుగా హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా సఖి కేంద్రానికి హఠాత్తుగా వివిధ కారణాలచే ఇంటి నుంచి బయటకు వచ్చిన బాధిత స్త్రీల కోసం తాత్కాలిక వసతి, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి తరుపున కేసుల నమోదు, ఎఫ్ఐఆర్ చేయించడం లాంటి సేవలు బాధిత మహిళలకు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఆర్. అరుణ, కో-ఆర్డినేటర్ జి. రాజకుమారి, లీగల్ కౌన్సిలర్ ఇ. అంజని, టి. శ్రావణి, కె. సరిత, యం. సుమలత, యం. పుష్పలత, యన్. నవీన్ కుమార్, సిబ్బంది, అధికారులు తదితరులు ఉన్నారు.

## మీ సేవా నిర్వాహకం తో ఇంజనీరింగ్ సీటు కోల్పోయిన మెరిట్ విద్యార్థిని

**-ఉన్నతాధికారులు న్యాయం చేసుకోవాలని వినతి**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): మీ సేవా నిర్వాహకం తో మెరిట్ విద్యార్థిని ఇంజనీరింగ్ సీటు కోల్పోయిన సంఘటన ఖమ్మం లో జరిగింది. మోకరి లావణ్య తండ్రి నరసింహారావు కే.జీ.బి.వి ఖమ్మం లో ఇంటర్మీడియట్ ఎం.పి.సి.గ్రూప్ లో చదువుకొని 985 మార్కులు సాధించినది. ఎప్ సెట్ లో 95430 ర్యాంకు సాధించింది మొదటి కౌన్సెలింగ్ లో కాకతీయ యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ లో సెల్ఫ్ ఫైనాన్స్ క్రింద సీట్ వచ్చింది. కాని హాస్టల్ సౌకర్యం లేదని తెలిపారు. కడు బీద కుటుంబానికి చెందిన ఒదున, ద్వితీయ కౌన్సెలింగ్ లో హైదరాబాద్ లోని స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాల నందు సీటు వచ్చింది. ప్రభుత్వ హాస్టల్ లో వుండి చదువుకొనుటకు నిర్ణయించుకొని మీ సేవ సెంటర్ లో రిపోర్టు చేయుట కు వెళ్ళగా వారి నిర్లక్ష్యం కారణంగా సీటు కాన్సిల్ చేయబడినది. స్పాట్ కౌన్సెలింగ్ వున్నా ఫీజు రీయింబర్స్ మెంట్ వుండదు. జే. ఎన్.టి.యు.కళాశాలల్లో చాలా ఖాళీలు వున్నందున ఏదో ఒక బ్రాంచి నందు ఫీజు రీయింబర్స్ సౌకర్యం తో సీటు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. నేను ఎరుకల (ఎస్టీ) కులమునకు చెందిన అత్యంత బీద కుటుంబానికి చెందిన తనకు ప్రభుత్వం దయతో ఆదుకోవాలని కోరారు నా తల్లి ఇళ్లల్లో పని చేస్తుందని, నాన్న దినసరి కూలి గా పని చేస్తారని తెలిపారు.

## ఉపాధ్యాయు పదోన్నతుల సీనియారిటీ లిస్ట్ లో అభ్యంతరాలను సరి చేసి సీనియారిటీ లిస్ట్ ను రూపొందించాలి

**-జిలా విద్యాశాఖాధికారికి పి.ఆర్.టి.యు అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు వినతి**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): త్వరలో జరగబోయే ఉపాధ్యాయుల పదోన్నతుల సీనియారిటీ లిస్టుల లోని అభ్యంతరాలను సరిచేసి మరలా సీనియారిటీ జాబితాలు రూపొందించాలని కోరుతూ పి ఆర్ టి యు ఖమ్మం అర్బన్ మండల శాఖ అధ్యక్షుడు గుడి పూడి శ్రీనివాసరావు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సూపరిండెంట్ చావా శ్రీనివాసరావు కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1989 డిఎస్సీ వారి పేర్లు కూడా జాబితాలో ఉన్నాయని గతంలో అనేకసార్లు తిరస్కరించిన వారి పేర్లు కూడా ఉన్నాయని తెలిపారు అధికారులు క్షుణంగా పరిశీలించి అట్టి వారిని తొలగించి మరలా జాబితాలు తయారు చేయాలని పేర్కొన్నారు.

## అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాట్లు లో నిర్లక్ష్యం సహించేది లేదు

**-మొక్కలు నాటటమే కాదు...వాటికి రక్షణ కంచె ఏర్పాటు చేయాలి**
**-డీఆర్డీవో అడిషనల్.పీడీ. శిరిషా**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ అవెన్యూ ప్లాంటేషన్ పనులలో నిర్లక్ష్యం ను సహించేది లేదని డీఆర్డీఓ అడిషనల్ పీడీ శిరిషా హెచ్చరించారు. మండలం లోని రాజేశ్వరపురం, అమ్మగూడెం పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. .జిల్లా లోని అన్ని పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా మొక్కలు నాటే విధంగా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతీ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతీ పంచాయతీ పచ్చటి తోరణాలు మాదిరిగానే - రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. నర్సరీలో మొక్కలు సంరక్షణ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. ప్రతీ మొక్క కు లెక్క కచ్చితంగా ఉండాలని సూచించారు. జిల్లాను ఆదర్శంగా ఉండేలా మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ప్రతి పంచాయతీకి ఇచ్చిన లక్ష్యను నెరవేర్చాలని సూచించారు. మొక్కలు నాటటమే కాకుండా వాటిని రక్షించేందుకు వెంటనే కంచె ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నేలకొండపల్లి మండలంకు ఇచ్చిన టార్గెట్ 70 వేల మొక్కలను నాటాలని సూచించారు. వాటిలో 15 వేల అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు, 7,100 మొక్కలు రిప్లేస్మెంట్ మొక్కలను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అవెన్యూ ప్రాంటేషన్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఎంపీడీవో. ఎం.యర్రయ్య, ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, ఈసీ శేషగిరిరావు టెక్నికల్ అసిస్టెంట్ జి నాగేందర్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ నీ విజయవంతం చేయండి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు సూచించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల పాలిట వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయ నిధి ని మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో సకాలంలో బాధితులకు అందుతున్నట్లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయం లో ఉదయం 10.30 గంటలకు మండలం కు చెందిన చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కావునా కార్యకర్తలు, నాయకులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాదాన్ని ప్రవేశపెట్టడమే బీజేపీ లక్ష్యం...కెవిపిఎస్




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
ఖమ్మం రూరల్ ఈ దేశంలో మరోసారి మనువాదాన్ని ప్రవేశపెట్టడమే బీజేపీ లక్ష్యమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో కెవిపిఎస్ పాలేరు డివిజన్ కమిటీ సమావేశం సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు పగిడిపల్లి వెంకట్రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ...78 ఏళ్ల స్వతంత్ర భారతంలో కులం పేరుతో ఇప్పటికీ దళితులపై దాడులు,దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్రం సిద్ధించాక ఈ దేశ బంగారు భవిష్యత్తు కోసం రాసుకున్న రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ కుల,మత,ప్రాంతం పేరుతో ప్రజలను విభజిస్తూ,అల్లర్లు సృష్టిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ బీజేపీ తమ పబ్బం గడుకుంటుందని విమర్శించారు. దళితులంతా చైతన్యవంతమై బిజెపి ఆగడాలను అరికట్టాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు.కెవిపిఎస్ నాయకులు కొమ్ము శ్రీను,పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులకు చోటు దక్కిందని,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితుల్లో ఎంతో మంది ఇల్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని,అర్హులైన దళితులకు ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దళితవాడల్లో అనేక సమస్యలు తిష్టవేశాయని వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దళిత కాలనీలల్లో మౌలిక సదుపాయాలు డ్రైన్లు,రోడ్లు,వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళితులంతా ఐక్యమైతే ఎటువంటి మతోన్మాద శక్తినైనా అడ్డుకోవచ్చన్నారు. దేశవ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జానకి రాములు,మామిడాల ఉపేందర్,దాసరి మహేందర్, రాము,నాగరాజు,రాయల సుందరయ్య, వెలుతురు రామనాథం, ఏపూరి వరకుమార్, రామనాథం,కొట్టె రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కామేపల్లి.సూర్య మేజర్ న్యూస్
66మంది లబ్ధిదారులకు17,30000వేలా మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు. అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ.. అనారోగ్యాల బా రిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుంది అన్నారు. చెక్కు తీసుకున్న లబ్ధిదారులు బ్యాంకుల్లో వేసుకోవాలని సూచించారు. ప్రజలు ఏరి కోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నెర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం ఇందిరమ్మఇల్లులు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది మన కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరడంలో కాస్త ఆలస్యం అవుతుంది. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే వారికి ప్రజలు ఆశీస్సులు అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ .మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు పిఎసిఎస్ కొండా యి గూడెం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్. జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్.ఆత్మ కమిటీ డైరెక్ట్ ర్ దమ్మా లా పాటి సతయ్యనారాయ నబానోత్ నరసింహ నాయక్ బొడ్డు లక్ష్మి నారాయణ. పాలొగొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

## -అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపిన పుస్తక భాండాగారం గ్రంథాలయం

## - పుస్తక పఠనం మానవాళి అభివృద్ధికి తొలి మెట్టు ,-లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి

## -గ్రంథాలయాలను ప్రజలు వినియోగించుకోవాలి,- స్పెషల్ ఆఫీసర్ బి.తారా దేవి



కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్
జాతీయ గ్రంథాలయ దినోత్సవంను కామేపల్లి శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా గ్రంథాలయ దినోత్సవ విశిష్టతను పాఠకులు,చందాదారులు,గ్రామస్తు లకు వివరించారు.గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.అనేకమంది జీవితాల్లో వెలుగులు నింపిన భాండాగారం గ్రం థాలయం అన్నారు.పుస్తక పఠనం మానవాళి అభివృద్ధికి తొలి మెట్టని మండల వ్యవసాయ శాఖ అధికారి,కామేపల్లి పంచాయతీ స్పెషలా ఫీసర్ బి.తారా దేవి అన్నారు.విజ్ఞానంతో పాటు వినోదమును పొందేందుకు గ్రంథాలయాలు వేది కలుగా నిలుస్తాయి అన్నారు.గ్రంథాల దినోత్సవం సందర్భంగా గ్రంథ పాలకురాలు లలిత కుమారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రంథాల యం ఆవరణలో లైబ్రేరియన్ లలిత కుమారి, ఏవో తారా దేవి, ప్రముఖ సామాజికవేత్త,జాతీ య ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ మొక్కలు నాటారు.నాటిన మొక్కలకు నీళ్లు పో సి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు.మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అన్నారు.మానవా ళి మనుగడకు మొక్కలే మూలాధారం అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విరివిగా మొక్కలు నాటి పచ్చద నాన్ని పెంపొందించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంను అందించి ప్రగతి పథంలో పయ నించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు కొమ్మినేని భద్రయ్య,జర్పుల రమేష్, తులసి,మదార్,రుక్మిణి,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయం రంగనాథన్ జీవితం




బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
గ్రంథాలయ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహోన్నతుడు ఎస్ ఆర్ రంగనాథన్ అని ఆయన జీవితం ఆదర్శనీయమని బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ, గ్రంథాలయ అధికారి అనుముల మోహన్ లు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఆర్ రంగనాథన్ లైబ్రరీ సైన్స్ రంగంలో దూర దృష్టి గల మార్గదర్శకుడన్నారు. గ్రంథాలయ సంబంధించి గొప్ప పరిశోధన శాస్త్రవేత్తగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి అంతోటి తిరుపతరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
ఖమ్మం రూరల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం రెడ్డిపల్లి గ్రామం మారెమ్మ గుడి శ్రీనివాసరెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులుగా మల్లెల వీరన్న ప్రధాన కార్యదర్శిగా తొర్రికొండ రవి కోశాధికారిగా ఎస్కే గౌసమీయా గౌరవాధ్యక్షులు పెరుమాళ్ళ పల్లి రమేష్ బాబు, కొండపర్తి రఘురాం ప్రసాద్ గౌరవ సలహాదారులు అరెంపుల రామమూర్తి బోయిన సంగయ్య ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు తిరుపతి రావు, ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు, ప్రధాన కార్య దర్శి కేస్ బాబా జిల్లా మాజీ గౌరవ సలహాదారులు ఉస్మాన్ జిల్లా కార్య వర్గ సభ్యులు అరెంపుల మస్తాన్,లాస్య అంజి, శివ, రూరల్ ఉపాధ్య క్షులు యు శ్రీనివాసరెడ్డి జాయింట్ సెక్రెటరీ డి లక్ష్మణ్,ఏ రాజా . మీడియా కోఆర్డినేటర్ బచలకూరి వెంకటేష్ కార్యవర్గ సభ్యులు మునావత్ రవి,బి. సాయి, బి. సురేష్ సిహెచ్ . మధు, వంశీ, గోపి, నరేష్, రూ రల్ సభ్యులు వేణు గోపి మహేష్ సాయి వకీల్, విజయ్ పాల్గొన్నారు.

# వర్షం వంపునకు గురైన వరి, పత్తి పంటలు...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...
మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి గురైన వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధి కారి పుల్లయ్య సందర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నేలపట్ల, తురకగూడెం, కూసుమంచి, నర్సింహులగూడెం జీళ్లచెరువు గ్రామాలలో వర్షానికి దెబ్బతిన్న వరి పత్తి పొలాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడి పంట వివరాలను స్వీకరించారు.
ఇది ఇలా ఉండగా మండలంలో సుమారుగా 600 నుండి 700 ఎకరాల్లో వరి ప్రతి భారీ వర్షానికి గురైనట్టు ప్రాథమిక అంచనా వేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, ఏఈఓ రవీందర్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**- దమ్మపేట నుండి**
**-వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, - రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై చర్చ**



**ఖమ్మం సూర్య బ్యూరో**

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ముందస్తుగా తీసుకోవల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి ప్రభాకర్ లు పాల్గొన్నారు. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండేలా ముందస్తుగా తెలియజేయాలని వ్యవసాయశాఖ మంత్రికి సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు, పంటలకు వచ్చిన ముప్పేమి లేదని, ఒకవేళ భారీగా వర్షాలు పడితే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రికి తెలిపారు. దూర ప్రయాణాలు మానుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా యూరియాపై ముఖ్యమంత్రి అడగగా.. నిన్నటి నుంచి మాత్రమే మనకి రామగుండం నుండి యూరియా సరఫరా మొదలైందని, రోజుకు ఒక %థిునివ% యూరియా సప్లై చేస్తున్నారని, దానిని డిమాండ్ ఉన్న జిల్లాలకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే తాను 4 సార్లు, స్వయంగా ముఖ్యమంత్రి 4 సార్లు కేంద్ర ఎరువులు, రసాయనలు శాఖ మంత్రి నడ్డాని కోరిన, కేంద్రం నుండి ఎలాంటి రెస్పాన్స్ లేదని, 4 నెలల నుండి వారు కేటాయించిన విధంగా ఎప్పుడూ పూర్తిగా సరఫరా చేయలేదని, మన దగ్గర ఉన్న బఫర్ స్టాక్ తోనే ఇప్పటివరకు సర్దుబాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెలలో యూరియా వాడకం ఎక్కువగా ఉంటుందని, వరి నాట్లు కూడా 15 వరకు అయిపోతాయని, యూరియా ధరలు తక్కువగా ఉండటం వలన కూడా ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు.

రాష్ట్రంలో ఇప్పటికే యూరియా కొరత ఉందని, కేంద్రం నుండి అవసరం మేరకు యూరియా రాకుంటే ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. ఢిల్లీలోని మన రాష్ట్ర ఎంపీలను కేంద్ర మంత్రి జెపి నడ్డా ని కలిసి మరోసారి రాష్ట్రానికి రావాల్సిన యూరియా గురించి అడిగేవిధంగా సూచించాలని ముఖ్యమంత్రిని ఈ సందర్భంగా మంత్రి కోరడం జరిగింది.

# మండల అధ్యక్షుడు పాగర్తి ఆధ్యక్షతన పట్టణంలో బైక్ ర్యాలీ

**-విజయవంతమైన బీజేపీ తిరంగా యాత్ర**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతమైంది. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్యక్షతన పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.జాతీయ జెండా చేత పట్టుకుని వందేమాతరం నినాదాలతో ర్యాలీలో హోరెత్తించారు. పట్టణంలోని పుర వీధులలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ... సింధూర్ అబండ విజయం తరువాత దేశ వ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకం తో దేశ భక్తి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సాయుధ దళాల ధైర్య సాహసాలు,ప్రజల ఆకాంక్షలతో సింధూర్ గొప్ప విజయం సాధించిందని అన్నారు.హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు నున్న రవి,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,రవికుమార్. మన్నె కృపారావు, మలేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞాన రత్నం, షర్ఫుద్దీన్,పి దివాకర్,కొండ హర్ష,చక్రవర్తి, శేషగిరి,లక్ష్మీనారాయణ, కట్ల అప్పారావు, ఉదయ్,ఎలిగేటి గిరి,ఎ హరిబాబు, క్రాంతి,కళ్యాణం నాగేశ్వరరావు,రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన రామిశెట్టి అచ్చమ్మకు మంజూరైన రూ. 25 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. సదరు లబ్ధిదారురాలు అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, దండి రంగారావు, వెంపటి రాము, బుద్ధి రాధాకృష్ణ ,నాగేశ్వరరావు, వీర నాగులు , తమ్మనబోయిన కర్ణ, నలబోలు ఉపేందర్ రెడ్డి , యువజన సంఘం నాయకులు మిరియాల నరున్ తేజ్, అక్కినపల్లి దేవయ్య మేళ్లచెరువు నరేష్ , బుద్ధి అప్పారావు, చింతల ఉదయ్ , చింతల బన్నీ, అనీల్, మహిళా సమాఖ్య సభ్యులు కొత్త రమాదేవి, ఎర్రబాటి మమత, అక్కినపల్లి మమత , నలబోలు అనిత, బుద్ధి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ గా కొరకొప్పు డేవిడ్ నియామకం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



సారధి నగర్ గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన కొరకొప్పు డేవిడ్ ను తెలంగాణ దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం సూచన మేరకు తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ నియమిస్తూ నియామక పత్రాన్ని మామిల్లగూడెం ఆఫీసులో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ నకిరికంటి సంజీవరావు అందజేశారు . భారత రాజ్యాంగాన్ని రక్షించడమే ఈ సంఘము యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు . ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ డేవిడ్ మాట్లాడుతూ గతంలో ఆర్టిఐ జిల్లా కన్వీనర్ గా పనిచేశారని వారు చేసిన పలు సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందని , తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . వీరితోపాటు జిల్లా కో కన్వీనర్ గా అజ్మీర శ్రీకాంత్ ను నియమించడం జరిగిందని తెలిపారు . ఎటువంటి బలోపేతాలకు లొంగకుండా తెలంగాణ దళిత సంక్షేమ సంఘం కొరకే శక్తి వంచన లేకుండా పనిచేసే సంఘాని బలోపేతం చేసి మరింత ముందుకు తీసుకెళ్తున్నారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బద్రు నాయక్ , బహుజన నాయకులు రవిచంద్ర నాయక్ , కిషన్ నాయక్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# దుఃఖంలో తోడుగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్

**- బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం**

**పాలేరు ఆర్సి సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమా చార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. జూలై 16వ తేదీ నుంచి 31వ తేదీ మధ్య మరణించిన వ్యక్తుల కుటుంబాలకు మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సాయంతో తిరుమలయపాలెం మండలంలోని పిండి ప్రోలు, తెట్టెలపాడు, గోపాయిగూడెం, జింకలగూడెం, జల్లెపల్లి, హైదర్ సాయిపేట, సుబ్లేడు, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి, రఘునాధపాలెం, కాకరవాయి, సోలిపురం, పైనంపల్లి, రాజారం, బచ్చోడు, బీరోలు, తాళ్ళచెరువు గ్రామాల బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం కలిగింది.ప్రజల కష్టసమయంలో అండగా నిలబడటం పీఎస్ఆర్ ట్రస్ట్ లక్ష్యమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగు తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లం శ్రీను, రామసహాయం నరేష్ రెడ్డి, రామసహాయం అరవింద్ రెడ్డి, కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, ఉన్నం రాజశేఖర్, అంబేద్కర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు పోతురాజు బాల జన్మదిన వేడుకలు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం మూడవ పట్టణం బోస్ బొమ్మ సెంటర్ నందు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు పోతు రాజు బాల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో , సిరి సంపదలతో ఉండాలని మిత్రులు , శ్రేయోభిలాషులు , బంధువులు తదితరులు ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మిత్రులు తాడికొండ రంగారావు , శ్రీనివాసరావు , గీతారెడ్డి , నర్రా రాజేష్ , ఒరుగంటి శ్రీను , చిన్ని , శ్రీకాంత్ , బొమ్మ కంటి పాపారావు , చిన్నారి , ఉబ్బని రాంబాబు , బెజ్జం రామస్వామి , వడ్డనపు కోటి , గంట శివ , ఏనుగుల రాజా , కలిపెల్లి లింగయ్య లు పాల్గొని మాట్లాడారు . తనను నమ్మిన వ్యక్తులకు ఏ సమస్య వచ్చినా అన్నా అంటే నేనున్నానంటూ ముందుండి సేవా గుణం కలిగి వ్యక్తి పోతురాజు బాల అని ఆయన జన్మదిన వేడుకల్లో మేము పాల్గొనడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.



# ఖమ్మం రూరల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఖమ్మం రూరల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈరోజు రెడ్డిపల్లి గ్రామం మారెమ్మ గుడి శ్రీనివాసరెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులుగా మల్లెల వీరన్న ప్రధాన కార్యదర్శిగా తొర్రికొండ రవి కోశాధికారిగా ఎస్కే గౌసమీయా గౌరవాధ్యక్షులు పెరుమాళ్ళ పల్లి రమేష్ బాబు, కొండపర్తి రఘురాం ప్రసాద్ గౌరవ సలహాదారులు ఆరెంపుల రామమూర్తి బోయిన సంగయ్య ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు తిరుపతి రావు, ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు, ప్రధాన కార్యదర్శి కేస్ బాబా జిల్లా మాజీ గౌరవ సలహాదారులు ఉస్మాన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెంపుల మస్తాన్,లాస్య అంజి, శివ, రూరల్ ఉపాధ్యక్షులు యు శ్రీనివాసరెడ్డి జాయింట్ సెక్రెటరీ డి లక్ష్మణ్,ఏ రాజా . మీడియా కోఆర్డినేటర్ బచలకూరి వెంకటేష్ కార్యవర్గ సభ్యులు నునావత్ రవి,B. సాయి, b. సురేష్ ch. మధు, వంశీ, గోపి, నరేష్, రూరల్ సభ్యులు వేణు గోపి మహేష్ సాయి వకీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల జిఓ సవరించాలి




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- 2021 జూన్‌లో విడుదల చేసిన 5 ప్రిలిమినరీ జీవోలను యథావిధంగా గా గెజిట్ చేయాలనీ, మిగిలిన 68 షెడ్యూలు పరిశ్రమల కార్మికుల జీవోలను వెంటనే విడుదల చేయాలని స్థానిక ఇల్లందు మండల లేబర్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం సంబంధిత అధికారికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ మహమూద్ నాగరాజు, వెంకన్న, సత్యనారాయణ కోరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### 59మంది లబ్ధిదారులకు రూ.19లక్షల చెక్కులు పంపిణీ





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికి, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒకొక్కటిగా నెరవేరుస్తు ప్రజలు ఆరోగ్యం బాగోలేక దావాఖానలో వైద్యంకు అయ్యే ఖర్చులనిమిత్తం పేద ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో సిఎంఆర్ఎఫ్ పేరిట ఆర్థిక భరోసా అందిస్తోందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా 79మంది లబ్ధిదారులకు రూ 19లక్షల చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజారోగ్యం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఇటువంటి మంచిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండలరాము, మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, నాయకులు సాంబమూర్తి, టౌన్, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా దానియల్, పులి సైదులు, నాయకులు బోళ్ళ సూర్యం, గందె సదానందం, తాటి భిక్షం, మూతి క్రిష్ణ, ప్రసన్నకుమార్, క్రిష్ణప్రసాద్, ఈసం లక్ష్మణ్, బండి ఆనంద్, దండుగుల శివ, కల్లి పద్మ, పాయం స్వాతి, సుదర్శన్ కోరి, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు అమలు చెల్లించండి

### జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి డిమాండ్ చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో శానిటేషన్ సిబ్బందికి ప్రతినెల జీతాలు చెల్లించాలని , ప్రభుత్వ జీవో ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ స్థానిక లేబర్ ఆఫీసులో రికార్డ్ అసిస్టెంట్ జానీ మియా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ బందారు శరత్ బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ, కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల సమస్యలను వినతి పత్రం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, హాస్పిటల్ శానిటేషన్ సిబ్బంది నాయకురాలు యు రమ, ఎలక్ట్రికల్ యూనియన్ బాధ్యులు అన్నం లక్ష్మీనారాయణ, మమత, సరిత, రమేష్, రవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## “అందరివాడు ఫారెస్ట్ శంకరన్న”

### శ్రీ లలిత కామేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- అటవీశాఖలో సెక్షన్ ఆఫీసర్ గా 37 సంవత్సరాలు విధులు నిర్వహించి జూన్ 30 న ఉద్యోగ విరమణ పొందిన భూక్య శంకర్ అందరూ ముద్దుగా పిలుచుకొనే ఫారెస్ట్ శంకరన్నగా పేరు పొందారు. మంగళ వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెంలో వెలసిన శ్రీ లలిత కామేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మ కర్త శివలెంక అశ్విని కుమార్ ఆధ్వర్యంలో శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో అందరి చేత అందరివాడుగా పేరు సంపాదించుకున్నాడని, ఎవరు కలిసిన నవ్వుతూ పలకరించి మంచి చెడులు తెలుసుకొని అ వసరమైతే ఆర్థిక సహాయం చేయడంలో ముందుంటాడని కొనియాడారు. ప్రతి ధర్మాన్ని పాటిస్తూ ఆపదలో వున్నవారిని ఆదుకోవడంలో ముందుటారని అందుకే ఆయనకు అంత పేరు వచ్చిందని తెలిపారు. ఆలయ అభివృద్ధిలో శంకర్ పాత్రను గుర్తుచేసుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ కమిటీ తరుపున మొక్కను బహుమానంగా అందించి, స్వీట్స్ పంపిణీ చేసారు.ముందుగా శంకర్ కు పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.ఆలయ ప్రధాన అర్చకునితో వేద ఆశీర్వాదం అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్,ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి సాయి చైతన్య శర్మ,కమిటీ సభ్యులు శనగ రామచందర్ రావు,చెరుకు అశోక్,జానకి ప్రసాద్, సమ్మిడి జనార్ధన్ రెడ్డి, సంగ్రోత్ రంజిత్, వేటా సుధాకర్ రెడ్డి, కోరెగట్టు వెంకట నారాయణ, ఆనాబత్తుల సురేందర్,మిత్రులు లాయర్ తోట మల్లేశ్వర్ రావు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రేగళ్ల శ్రీను,మాలంపాటి సూర్యనారాయణ,తాండ్ర రాంబాబు, సాధం రామక్రిష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, బద్ది కిషోర్, కొత్తచెరువు హర్షవర్ధన్, పల్లపు యాకయ్య,కేశవ్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, సంపత్ మంత్రి, జూపూడి ప్రభాకర్, లింగ్యా నాయక్, బోసెట్టి సాంబయ్య, గంధం యాదగిరి, శివ ప్రసాద్, తాళ్లూరి ప్రసాద్, బాబ్జీ, పోటు ప్రవీణ్, మల్లయ్య, తదితరులు పాల్గొని సన్మానించారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి






జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పాల్వంచ కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్) - జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరములో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ విని యోగం వల్ల కలిగే నష్టాల పై చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలుచేయాలని సూ చించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ సూచించారు. డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవసర మైన వారికి చికిత్స అందించాలన్నారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీభూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు, జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్‌కు సూచించారు. ఇంటర్ కళాశాలలో మాదక ద్రవ్యలు వినియోగం వల్ల జరిగే నష్టాలు పట్ల అవగాహన కల్పించడానికి ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతి రేకంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విద్యార్థులకు, యువతకు, ప్రజల కు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత గంజాయి డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటిదశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు, విద్యా ర్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ఈ సమావేశం లో జడ్ పిపి ఈఓ నాగలక్ష్మి, ఇంటర్మీడిట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి





### రోడ్ల డ్రైనేజీ నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

### పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ డిఈ ముత్యాలమ్మ

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్వాలిటీ కంట్రోల్ డిఈ ముత్యాలమ్మ అన్నారు.మంగళవారం చండ్రుగొండ మండలపరిధిలో ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్, ఎస్సీ సబ్ ప్లాన్.. సిడిపి నిధుల ద్వారా, మంజూరైన సిసి రోడ్లను పంచాయతీరాజ్ డిఈ సైదులు రెడ్డితో కలిసి ఆమె పరిశీలించారు. సీసీ రోడ్ల నాణ్యత, కొలతలను ఆమె స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా అవసరాల కోసం వేస్తున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# భాజపా చేసిన ఓట్ల చోరీ ప్రజాస్వామ్యంపై దాడి

**అధికారం కోసం కుట్రలు చేస్తున్న భాజపాను దేశప్రజలు తరిమికొట్టాలి**

**ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – దేశవ్యాప్తంగా ఎన్నికలు న్యాయంగా జరగడం లేదనే అనుమానాలు చాలాకాలంగా కొనసాగుతున్నాయని, తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా విపరీతమైన అవకతవకలు చోటుచేసుకున్నాయని ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఆరోపించారు. దేశంలోని రాష్ట్రాల్లో ప్రజల్లో అసంతృప్తి, ఆగ్రహం ఉన్నప్పటికీ, ఎన్నికల షెడ్యూల్‌ను ప్రధానమంత్రికి అనుకూలంగా పొడిగించడం, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఫలితాలు రావడం ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కోవలోనే మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర ఫలితాలు అనుమానాస్పదంగా మారాయని భాజపా ఓట్ల చోరీ దేశమంతా విస్తరించకముందే దేశప్రజలు భాజపాను తరిమికొట్టాలని కోరారు. మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ డేటా ఇవ్వకుండా, సీసీటీవీ ఫుటేజీ తొలగించి నిజాన్ని దాచేప్రయత్నం చేసిందని, దీనిపై రాహుల్ గాంధీ బహిరంగ ఆరోపణలు చేశారని ఆయన గుర్తుచేశారు. బెంగళూరులోని ఒక్క మహాదేవపురలోనే 1,00,250 నకిలీ ఓటర్లు ఉన్నట్లు తేలిందనికాంగ్రెస్ పార్టీ పరిశీలనలో బెంగళూరు సెంట్రల్‌లోని మహాదేవపుర నియోజకవర్గంలో భారీ స్థాయిలో నకిలీ ఓటర్లు బయటపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆధారాలను కాంగ్రెస్ ఆన్‌లైన్‌లో ఉంచిందనీ బెంగళూరు సెంట్రల్‌లో మిగతా ఏడు సెగ్మెంట్లలో కాంగ్రెస్ ఆధిక్యం ఉన్నప్పటికీ మహాదేవపుర నకిలీఓట్లు బీజేపీ విజయానికి కారణమయ్యాయని ఆవేదన వెళ్లగక్కారు. ప్రస్తుతం బీహార్‌లో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణలో భారీ డిలీషన్లు, అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని, ఇవి భాజపా ఓట్ చోరీ ప్రణాళికలో భాగమని ఖాజా గౌస్ దుయ్యబట్టారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక వెలుగులోకి తేవడంతో పార్లమెంట్ ఎంపీల అరెస్టు ఇందులో భాగమేనన్నారు. ఈ కుట్ర దేశమంతా వ్యాపించే ప్రమాదం ఉందని, సుప్రీం కోర్టు తక్షణమే ఈ విషయంపై స్పందించి సంబంధిత కేంద్ర ఈసీ అధికారులను జైలుకు పంపి పార్లమెంటును రద్దు చేయాలని, రాహుల్ గాంధీ ప్రారంభించిన పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు నష్టపరిహారం అందించిన ఏడీఈ వెంకటరత్నం.. ఏఈ సాయికిరణ్





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వరావుపేట,దమ్మపేట మండలాలలో విద్యుత్ ప్రమాదాలలో మరణించిన కుటుంబాలకు అశ్వరావుపేట ఏడిఈ బి వెంకట రత్నం, ఏఈ సాయి కిరణ్ లు మంగళవారం నష్టపరిహార చెక్కులను అందజేశారు. ఈ క్రమంలోనే అచ్యుతాపురం గ్రామానికి చెందిన వసుపులేటి చిన్న పోలయ్య, దమ్మపేట గ్రామానికి చెందిన చిట్టేటి సూర్యచంద్రం కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ 5 లక్షల చొప్పున చెక్కులను ఆయన అందజేశారు. 2024వ సంవత్సరంలో పామాయిల్ తోటలో గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన వీరి కుటుంబాలకు తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ ద్వారా చెక్కులను అందించినట్లు ఏడిఈ వెంకటరత్నం తెలిపారు. ఈ దిశలోనే ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సరం విద్యుత్ షాక్ కు గురి అయి నలుగురు చనిపోగా గత సంవత్సరం ఇద్దరికీ ఈ సంవత్సరం ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ 5 లక్షలు చొప్పున 20 లక్షల అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ వినియోగదారులకు రైతులకు కొన్ని సూచనలు సలహాలు చేశారు అశ్వరావుపేట దమ్మపేట మండలాలలో అధిక శాతం పామాయిల్ సాగు ఉండటం చేత రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు నాణ్యమైన ఐఎస్ఐ మార్కు గలిగిన పరికరాలను వినియోగించుకోవాలని ఉతికిన బట్టలను ఐరన్ తీగలకు బదులుగా నైలాన్ తాడులను వాడాలని సూచించారు అంతేకాకుండా రైతులు స్టార్టర్స్ మరియు మోటారు పంప్ సెట్లకు ఎర్తింగ్ చూసుకోవాలని ఆయన తెలిపారు పశువులను విద్యుత్తు లైన్స్ కింద ట్రాన్స్ఫార్మర్స్ వద్ద ఉంచకూడదని విద్యుత్తు లైన్స్, కరెంట్ స్తంభాలు విరిగిపడిన వెంటనే సమీపంలో ఉన్న విద్యుత్ అధికారులకు తెలియపరచాలని తెలంగాణ ఉత్తర విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్ 19 12 కు కాల్ చేయాలని ఆయన తెలిపారు తద్వారా ప్రమాద రహిత విద్యుత్ ను వినియోగించుకోవచ్చు అని అన్నారు కార్యక్రమంలో దమ్మపేట ఏఈ సాయికిరణ్, అశ్వరావుపేట ఏఈ జి రవి, సబ్ ఇంజనీర్లు విజయ్, కృష్ణ, వెంకట్, శివశంకర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పూసపల్లి జెకెర్ ఓసీలో భూములు కోల్పోతున్న రైతుల భూములను సందర్శించిన ఎమ్మెల్యే, ఆర్డీఓ





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి ఇల్లందు ఏరియా జేకే ఓసీ ఎక్స్టెన్షన్లో భాగంగా తిలక్ నగర్ పంచాయితీ వాసులు పాతపూసపల్లి శివారులో ఉన్న వ్యవసాయ భూములను కోల్పోతున్నవ్యవసాయ భూములను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తగూడెం ఆర్డీఓ, ఇల్లందు తహశీల్దార్ రవికుమార్లు మంగళవారం సందర్శించారు. ఈ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి నష్టపరిహారం చెల్లించాలని ఏ ఒక్కరికీ నష్టం కలగకుండా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని సంబధిత అధికారులను ఎమ్మెల్యే, ఆర్డీఓ ఆదేశించారు. రైతులకు భూమికి నష్టపరిహారం చెల్లించలేని పక్షంలో భూములను సింగరేణి సంస్థకు ఇచ్చేదిలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం కృష్ణయ్య, అఖిలపక్షం కమిటీ నాయకులు సురేందర్, అబ్దుల్ నబీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మిన వారే కాజేయడానికి ప్లాన్

**అధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ఆన్లైన్లోకి పట్టా ఎక్కడం ఏమిటి..?**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – టేకులపల్లిమండలంలోని గోలియా తండ కు చెందిన మూడ్ లాల్ సింగ్, మూడ్ వీరన్న, మూడ్ నీలా లు 6 ఎకరాల28 గుంటలను మూడు సుందర్ వద్ద 1998,1999,2000 సంవత్సరాలలో ఈ భూమిని కొనుగోలు చేశాము అని బాధితులు తెలిపారు. టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం బాధితులు మాట్లాడారు. అదే గ్రామానికి చెందిన మూడు మంగ్య సన్నాఫ్ సుందర్ ఈజీ మనీ కోసం, ఈజీ భూమి కోసం పాకులాడుతూ, వంకర బుద్ధితో మానవత్వం లేకుండా ,239/150 సర్వే గల భూమిని ఆన్లైన్లో తన పేరు మీదికి మార్చుకోవడానికి, అధికారులకు ఏమన్నా ముడుపులు అందించి, తన స్వలాభం కోసం,భూమి కొన్నవారామైన తమకు అన్యాయం చేయడానికి చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు 2019లో కెసిఆర్ హయాంలో పట్టా మంజూరైనదని, అయినా సొంత తెలివితేటలతో, మరల దాన్ని వారసత్వం భూమిగా మార్చుకోవడానికి, మూడ్ మంగ్య చూస్తున్నాడని ఆరోపించారు. భూమి యజమానులకు చిత్ర,విచిత్ర సమస్యలు ఎదురవుతున్నాయి. ధరణి పోర్టల్ అమల్లోకి ,వచ్చినప్పటి నుంచి గతంలో ఎన్నడూ లేని, సమస్యలు వస్తున్నాయి. కొందరు భూమి కొన్న యజమానులు, ఏం చేయాలో తెలియక, తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సదరు వ్యక్తి 239/ 150/2 గల సర్వే నెంబర్ కింద, వారసత్వ భూమిగా పట్టా చేసుకునే విధంగా, ప్రయత్నిస్తున్నాడని, బాధితులు మొత్తుకుంటున్నారు.ఈ భూమిని ఏ విధంగా అధికారులు పరిశీలన లేకుండా, ఆన్లైన్ లోకి ఎక్కించడానికి ,అధికారులను పక్క దోవ పట్టించడానికి, సదరు వ్యక్తి ప్రయత్నిస్తున్నాడని తెలిపారు.కాని క్షేత్రస్థాయిలో ఎమ్మార్వో పరిశీలించి, సదరు బాధితులైన మూడ్ లాల్ సింగ్, మూడ్ వీరన్న, మూడ్ నీలా లకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

# జగదీష్ కాలనీ, ఎల్బీజీ నగర్‌లో మంచినీటి ఎద్ద డి పరిష్కరించండి

**గ్రామపంచాయతీ ఈవోకు సిపిఎం మెమోరండం అందజేత.**

**హామీ ఇచ్చిన పంచాయతీ ఈవో..**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ శివారు ఎల్బిజి నగర్ కాలనీలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈ.వో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ, గత పది నెలలుగా జగదీష్ కాలనీ శివారు ఎల్. బి. జి నగర్ లో మంచినీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు. గత పది నెలల క్రితం గ్రామపంచాయతీ డిపార్ట్మెంట్ వారు డ్రైనేజీ నిర్మాణం సందర్భంగా మంచినీరు పైపులను తొలగించారని నాటి నుండి నేటి వరకు స్కీము వాటర్, మిషన్ భగీరథ గోదావరి నీళ్ల రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిర్మించిన డ్రైనేజీ పై పెద్ద సైజు బిల్లలు వేశారని దానికి సమానంగా సిసి రోడ్డు పోస్తామని చెప్పి నేటికీ పోయకపోవడంతో అంబులెన్సులు, ఆటోలు రాక ఇబ్బంది పడుతున్నారని తక్షణం సీసీ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయాలని వారు కోరారు.నేపథ్యంలో గ్రామపంచాయతీ ఓ శ్రీనివాస్ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అంబోజీ రత్నం, పార్టీ సభ్యులు బయ్యని సౌభాగ్యం, స్థానికులు మారెళ్ళ అనసూర్య, బయ్యర్ల వెంకటరమణ, ఝాన్సీ, ఏనిక శిరీష, కాటిబోయిన భవాని ఏనిక రాణి బి రమణ, చంద్రమ్మ, తిరుపతమ్మ, జానకి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు శాఖా గ్రంథాలయంలో రంగనాథన్ జయంతి



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ వేడుకలు

### జెండా ఎగురవేసిన ఎఐఎస్ఎఫ్ జిల్లా మాజీ సహాయ కార్యదర్శి చాంద్ పాషా



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో మంగళవారం ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ జెండాను జిల్లా మాజీ సహాయ కార్యదర్శి చాంద్ పాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం సాధనే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించిందని తెలిపారు. నాటి స్వాతంత్ర్యోద్యమంలో అనేక మంది యువత బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘ మని పేర్కొన్నారు.నాటి నుండి దేశ సమగ్రతపై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘంగా పేరొందిందని తెలిపారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకై నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని భద్రాద్రి జిల్లా ఏఐఎస్ఎఫ్ మాజీ సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా పిలుపునిచ్చారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాలయాల్లో నెలకొన్న విద్యారంగా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పవన్, సాయి, ధనుష్, రామ్ చరణ్, నవీన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన సంఘం ఎఐఎస్ఎఫ్

### ప్రభుత్వ విద్య పరిరక్షణకై సమరశీల పోరాటాలు నిర్వహించేది ఏఐఎస్ఎస్

### ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్

### ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ హాజరై ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి గడ్డం వరుణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆవిర్భావ సమావేశంలో షాహిద్ మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు-పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన సంఘం ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. ఎంతో మంది రాజకీయ వేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని, 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలల్లో ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎస్కే నాసిర్, కొప్పుల పవన్ కళ్యాణ్, ఎస్కే షబ్బీర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కెఎల్ మహేంద్ర 18వర్ధంతి

### సింగరేణి కంపెనీ లాభాలవాటా ఇప్పించిన ఘనుడు కేఎల్ మహేంద్ర

### నాయకులు కె.సారయ్య, నజీర్ అహ్మద్



**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఎఐటియుసి ఆద్వర్యంలో కెఎల్ మహేంద్ర 18వ వర్థంతి వేడుకలను స్థానిక విఠల్ రావు భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత యునియన్ పతాకాన్ని ఉపాధ్యక్షులు దాసరి రాజారాం ఆవిష్కరించారు. మహేంద్ర చిత్ర పటానికి వర్కర్స్ యునీయన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, యూనియన్ కార్యదర్శి నజీర్ అహ్మద్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ మహేంద్ర కార్మిక పక్షపాతి అని సంపూర్ణ స్వరాజ్యం కొసం ఎఐటియుసి పిలుపు మేరకు వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుడు మహేంద్ర అని కొనియాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారనీ 1942లో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. స్వాతంత్ర్య అనంతరం తెలంగాణ ప్రాంతంలో నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నల్లమల గిరిప్రసాద్ నడిపిన గేరిల్లా పొరు తెలంగాణ రైతాంగం సాయుధ పొరాటంలో పాల్గొని రజాకార్లకు వ్యతిరేకంగా పొరాటం చేసిన సాయుధపొరాట యోధుడు మహేంద్ర, దేశంలో కార్మికవర్గానికి నాయకత్వం వహిస్తు ప్రపంచ కార్మిక సంఘాలకు అద్యక్షులుగా కొనసాగి ప్రపంచంలో కార్మికవర్గానికి అనేకహక్కులు సాదించిన ఘనుడు మహేంద్ర అని తెలియజేశారు. 1970 నుంచి1982 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీగా కొనసాగి పేద ప్రజలకు కార్మికులకు అనేక సమస్యలు పరిష్కరించిన ఘనత వారికె దక్కిందని అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్కు1984 నుంచి2001 వరకు అధ్యక్షులుగా కొనసాగుతు ఏప్రభుత్వరంగ సంస్థలో లేని కంపెనీ లాబాలవాట 10శాతం సాదించి యాజమాన్యం, ప్రభుత్వంతొ ఐడియాక్టు 12/3 అగ్రిమెంట్ చెసి లాబాల వాటకు బాటవేసినారనీ తెలిపారు. నేడు సింగరేణి కార్మికులు ఏప్రభుత్వం ఉన్న నేడు హక్కులా తీసుకొవడం జరుగుతుందనీ అది మహేంద్ర ఘనతెనని కొనియాడారు. ఈ వర్థంతి సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాద్యక్షులు దాసరి రాజారాం, ఫిట్ కార్యదర్శులు బానోత్ బాలాజీ, నాదెండ్ల శ్రీనివాసరెడ్డి, దాట్ల వేంకటేశ్వర్లు, యుగేందర్, బొల్లెద్దుల శ్రీనివాస్, మంగపతి, షెక్ వలి, అజ్మీరా కిషోర్, దాట్ల శ్రీకాంత్, ఎన్ ఐలయ్య, వాసం వేంకటేశ్వర్లు, కొటేశ్వర్రావు, రంజిత్ కుమార్, ఇబ్రహీం, హూసేన్, వల్లాల రాజమొగిలి, వీరస్వామి, ముఖేష్ పాసి, వేంకటేశ్వర్రావు, చావా కృష్ణ, అరేకల లక్ష్మన్ రావు, దండి రేవంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

### గిరిజన కార్పొరేషన్ సంస్థలో ఎటువంటి అవకతవకలు జరిగినా బాధ్యతలపై కఠిన చర్యలు..

### గోడౌన్స్, రికార్డులను తనిఖీలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కొట్నాక్ తిరుపతి..





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక్ తిరుపతి జిసిసి సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం భద్రాచలంలోని జిసిసి కార్యాలయం స్టాక్ నిల్వ ఉంచే గోడా ములను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ నేపద్యంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సంక్షేమము అభివృద్ధి కోసం గిరిజన కార్పొరేషన్ సంస్థలు స్థాపించారని,కనుక ఎటువంటి అవకతవకలు, జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి గిరిజన సహకార సంస్థకు ఎంత స్టాక్ వచ్చింది, అది ఎంత సప్లై జరిగింది.. పూర్తి వివరాలతో కూడిన స్టాక్ రిజిస్టర్ ఉండాలి తప్పుడు రాతలతో రిజిస్టర్లు మెయింటైన్ చేస్తే వెంటనే బాధ్యతలను విడుదల నుండి తొలగిస్తామని హెచ్చరించారు.రికార్డులన్నీ చాలా కరెక్ట్‌గా మెయింటెనెన్స్ చేయాలని ఎవరి మీదనైనా కంప్లీట్ పూర్వకంగా మా దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా ఉద్యోగం ఊడిపోతుందని తెలియజేశారు. భద్రాచలం జిసిసి ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంకుల నుంచి వచ్చే ఆదాయం, జిసిసికి వచ్చే ఆదాయ వనరులలో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఫ్రాడ్ జరిగినట్టుగా ఎవరైనా మా దృష్టికి తీసుకు వస్తే ఊరుకోబోమని కఠినంగా వ్యవహరిస్తామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సహకార సంస్థను భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తున్నారన్నారు.జిసిసిలో పనిచేసే ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. జిసిసి లు బలోపేతానికి మీరందరూ కృషిచేసి పూర్వ వైభవం తీసుకురావాలని, భద్రాచలం పెట్రోల్ బంకు త్వరలో ప్రారంభించడానికి ప్రయత్నిస్తానని, జిసిసి పరిధిలో ఖాళీ స్థలాల్లో కాంప్లెక్స్ కట్టిస్తే వీటి ద్వారా జీసీసీకి ఆదాయం సమకూర్చుకోవడానికి అవకాశం ఉంటుందని, జిసిసిలో 35 సంవత్సరాల నుండి సేల్స్‌మెన్‌గా పనిచేయుచున్నవారికి త్వరలో ప్రమోషన్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. జిసిసి ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు సంబంధిత మంత్రి సంప్రదించి ఇప్పించడానికి ప్రయత్నిస్తానని,జిసిసి లో పనిచేసే ప్రతి ఒక్క అధికారులు అప్రమత్తంగా ఉండి పనిచేయాలని గిరిజన ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందించే వాటిని దుర్వినియోగం చేస్తే సహించేది ఉండదన్నారు.అనంతరం జిసిసి కార్యాలయంలోని రికార్డులన్నీ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిఎం జిసిసి సమ్మయ్య, మేనేజర్ జయరాజ్, జిసిసి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండలంలో ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డు లను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు.పిఎసిఎస్ లో యూరియా నిల్వలను పరిశీలించారు. మండలంలో యూరియా కొరత లేదని పి ఎసిఎస్ ద్వారా ఇప్పటికే 965 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని, ప్రైవేట్ డీలర్ల ద్వారా 1006.58 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేశామని తెలిపారు. అనంతరం చెట్టుపల్లి, శంభునిగూడెం పరిసర ప్రాంతాల్లో మొక్కజొన్న చేనులను పరిశీలించి రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, ఏఈవోలు లెనిన్, బాలరాజు, పిఎసిఎస్ సీఈవో యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

అశ్వారావుపేట, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట మండలం వినాయకపురం హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధి తిరుమలకుంట నివాసి లింగాల జయలక్ష్మి తన ఫిర్యాదులో తన భర్త ఆర్.ఎం.పీ. డాక్టర్‌గా లింగాల చక్రధరరావు పని చేస్తున్నాడని, 2022 డిసెంబర్ 08న దురదపాడు (గ్రా) నుండి ఫోన్ వచ్చినదని, పేషెంట్ వైద్యం చేయడానికి వెళుతున్నానని తనకు వరుసకు కోడలైన దాసరి రమణకు చెప్పి బయటకు వెళ్లాడని తాను సాయంత్రం ఇంటికి రాగా చెప్పినది. ఆ రాత్రికి నేను ఫోన్ చేయగా నేను వచ్చేసరికి రాత్రి అవుతుంది మీరు తిని పడుకోండి అని చెప్పారని, ఆ తర్వాత కూడా రెండుసార్లు ఫోన్ చేస్తే తను ఎత్తలేదని, ఇంటికి కూడా రాలేదని. 2022 డిసెంబర్ 9న రెండు సార్లు కాల్ చేశాను, లిఫ్ట్ చేయలేదు. పక్కింటి పరికల చేను రామా నా భర్తకు కాల్ చేయగా ఎవరో లిఫ్ట్ చేసి, మందులు కొనడానికి భద్రాచలం వెళ్ళాడని చెప్పారు. నేను భయం వేసి నా కూతురు బండి ప్రభావతికి ఫోన్ చేయగా, నా వద్దకు వచ్చినది. వినాయకపురం లోని గుగ్లోత్ వెంకటేశ్వరరావు జీడి మామిడి తోట ముందున్న పొలానికి వెళ్ళే దారిలో మృతదేహం ఉందని వార్త వాట్సాప్ గ్రూప్‌లో రావడంతో నా కుమారుడు విజయబాబు హైదరాబాద్ నుండి వాట్సాప్ ద్వారా నా కూతురికి చెప్పడంతో, నా కూతురు నాకు చెప్పకుండా ఆటోలో 11 గంటలకు మృతదేహం వద్దకు తీసుకెళ్లగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కుడి భుజం నుండి పదునైన ఆయుధంతో నరికి చంపిన గుర్తులు ఉన్నాయని, వారిపై తగిన చర్య తీసుకొమ్మని అప్పటి అశ్వారావుపేట సబ్‌ఇన్స్పెక్టర్ బి. రాజేష్ కుమార్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. తదుపరి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. బాలకృష్ణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు దర్యాప్తు అనంతరం కోర్టులో అశ్వారావుపేట మండలం తుమ్మలకుంట నివాసి షేక్ నసీర్ అలియాస్ నజీర్ అలియాస్ థంగ్గి అట్టి హత్య చేశాడని, అప్పటి ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం ఇరు పక్షాల వాద, ప్రతి వాదనలు విన్న తదుపరి షేక్ నజీర్‌పై హత్యా నేరము రుజువు కాగా జీవిత ఖైదు, రూ.1000- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. అశ్వారావుపేట సబ్‌ఇన్స్పెక్టర్ వై. రాజు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి. నాగేశ్వరరావు లు సహకరించారు.కేసులో శిక్ష పడడానికి కృషి చేసిన అశ్వారావుపేట పోలీసులను గౌరవ కొత్తగూడెం సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి లోని 36 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 97 మంది లబ్దిదారులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య సీఎంఆర్ఎఫ్(ముఖ్యమంత్రి సహాయనిధి) చెక్కులను మంగళవారం టేకులపల్లి పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. ఇల్లందు క్యాంప్ కార్యాలయంలో జరిగిన రూ.33.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ ,సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని, పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా, తమ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, బోడ మంగీలాల్, మధురెడ్డి, సంజయ్, సరిత, భూక్యా శంకర్, సర్దార్, కాలే ప్రసాద్, నర్సింగ్ లక్ష్మయ్య, రాందాస్, బానోత్ రవి, శంకర్,ఈశ్వర్, నవీన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న ఐఎన్టీయూసీ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయండి

**ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి ఇల్లందు ఏరియా 24 సివిల్ డిపార్ట్మెంట్ అసంఘటిత కార్మికులతో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పిట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ జేవీలు మాట్లాడుతూ.. సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు 24 ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ నందు అసంఘటిత కార్మికులతో ఈ పిట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ యూనియన్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 14తేదీన ఐఎన్టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను అసంఘటిత కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 24 సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్, ప్రియాంక, ఖర్గే లనుఅరెస్టు చేయడం సరికాదు

**కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు వసీం పాషా**



చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)- పార్లమెంటు నుండి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన లిరాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ ,మల్లికార్జున్ ఖర్గే తో పాటుగా ఇండియా కూటమి ఎంపీలు అక్రమ అరెస్టును ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు ఎస్ కే . వసీం పాషా తీవ్రంగా ఖండించారు.ఓట్ల అవకతవకలపై విపక్ష పార్టీల ఎంపీలు న్యాయబద్ధంగా ఈసీ నీ కలిసి ప్రజాస్వామ్య యుతంగా చేస్తున్న మా పోరాటానికి అండగా నిలబడి, బీజేపీ చేస్తున్న ఓట్ల చోరీనీ ఖండిస్తూ దేశప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలు చేస్తున్న న్యాయపోరాటానికి, ర్యాలీని అడ్డుకోవడం అనేది చాలా అమానీయమైన చర్య దీనిని తీవ్రంగా ఖండించారు ఈ పోరాటం రాజకీయమైంది కాదని, ఇది ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యాంగాన్నీ, ఒక వ్యక్తి, ఒక ఓటు హక్కును కాపాడే పోరాటమని పాషా తెలిపారు.ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ మొన్న లోక్ సభ లో ప్రశ్నించినప్పటికి అధికార పార్టీ సభ్యులు సమాధానం చెప్పలేదని ఆయన విమర్శించారు. ఇండియా కూటమి ఎంపీ తో కలిసి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష ఎంపీలు ఈసీ కార్యాలయానికి వెళ్తుండగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వారిని అక్రమంగా అరెస్టు చేయించదని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చేస్తున్న న్యాయ పోరాటానికి దేశ ప్రజలు ప్రతి ఒక్క ఓటరు అండగా ఉన్నారని ఆయన తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా ఐటీడీఏ పీవో బి. రాహుల్**






అశ్వారావుపేట టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యార్థుల చదువుల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు భవిష్యత్తు పట్ల స్పష్టమైన దిశా నిర్దేశం చూపించేందుకు 'ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిర్వహించారు.ఈ కార్యక్రమం కోసం హైదరాబాదు నుండి ప్రత్యేకమైన మోటివేషన్ స్పీకర్లను ఆహ్వానించి అశ్వారావుపేట ముస్లిం మైనారిటీ బాలికల పాఠశాలలో ఇన్స్పైర్ మైండ్స్ , ఇగ్నైటింగ్ సోల్స్ సభ్యులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం లక్ష్యసాధన భవిష్యత్తు ప్రణాళిక వంటి అంశాలపై చక్కని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి స్ఫూర్తి సహకారం అందించిన సంస్థ వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాల వరకే పరిమితం కాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు మనసులో అగ్ని వెలిగించాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీడీఏ పీవో బి. రాహుల్,మోటివేషన్ స్పీకర్స్ జైపాల్,రంజిత్, సుధాకర్,రామ్,శ్రవణ్,అయ్యప్ప సురేంద్ర,నవీన్, ఖాసీం, మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు,స్థానిక అధికారులు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న నర్సరీలు...

**కలకలల్లాడాల్సిన నర్సరీ ఎండు ముఖం**

**మొక్కలు చనిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**నర్సరీలో వాచర్, మోటార్ సమస్య ను పరిష్కరించాలని డిమాండ్.**

**చంద్రుగొండ మండలం రెపల్లవాడ నర్సరీ అధ్వానం**





చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)- నర్సరీల్లో మొక్కల పెంపకంలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించి పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో కొంతమంది అధికారులు స్వార్థంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది. గత పదేళ్లకుపైగా నర్సరీల్లో మొక్కలు పెంచుతుండగా ప్రస్తుతం మాత్రం నర్సరీల పరిస్థితి అగమ్య గోచరంగా మారినట్లు తెలుస్తోంది. మండలంలోని రెపల్లవాడ గ్రామంలో నర్సరీల నిర్వహణ అగోచరంగా ఉంది. ఈ నర్సరీని కొట్టేసుకుని నాధుడు కరువయ్యాడు. నర్సరీలో వాచర్ సమస్య అలాగే మోటర్ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు. నర్సరీలో 12,000 మొక్కలను పెంచారు అందులో చాలావరకు మొక్కలు ఎండిపోయాయి. ఉన్నతాధికారులు స్పందించి దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తీసుకొని రావాలని స్థానికులు కోరుతున్నారు.

# ఈ నెల 13 వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో ప్రవేశానికి అవకాశం

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - ఈ నెల 13వ తేదీలోపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచంద్రరావు, కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో చేరే విద్యార్థులు ఈనెల 13వ తారీకు లోపు అడ్మిషన్ పొందగలరు విద్యార్థులు తప్పనిసరిగా ఇంటర్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా ఐటిఐ లేదా డిప్లమాలో రెండు సంవత్సరాలకు చేసిన విద్యార్థులు డిగ్రీలు అడ్మిషన్ పొందాలని కోరారు. ఈ సంవత్సరం నుండి గిరిజన విద్యార్థులకు డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉచిత విద్యా అవకాశాన్ని కల్పించడం జరిగిందని, కాబట్టి గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

# ఈనెల 14న జి.ఎం కార్యాలయంలో ధర్నాను జయప్రదం చేయండి

### ఏరియా ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగుల దీర్ఘకాలికం గా ఉన్న సమస్యలపై గళం విప్పాలని ఐఎన్ టియూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కార్మికులను కోరారు. మంగళవారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన జి.ఎం కార్యాలయంలో చేపట్టే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్ల లోని ఉద్యోగులందరూ పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు జీదుల రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడివాడ సీతారామరాజు, ఫిట్ కార్యదర్శి చిలక రాజయ్య, గోపు కుమార స్వామి ,ఎండి సత్తార్ పాష, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీలు సకినాల సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, ఏం కొమరయ్య, నవీన్, ఈశ్వర్,రాజేశ్వర్ రావు, ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, పవన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్, పి.ఎల్.ఆర్.బోనస్ చెల్లించాలి

### సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్





కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్, పి.ఎల్.ఆర్. బోనస్ చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ డిమాండ్ చేసింది. మంగళవారం కొత్తగూడెం బంగ్లాస్ ఏరియాలో కార్పొరేట్ ఏరియా సెక్రెటరీ రాకేష్ అధ్యక్షతన కాంట్రాక్ట్ కార్మికుల పిట్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కార్యదర్శి , జె.బి.సి.సి సభ్యుడు పి. మాధవ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యుడు టి.ఎస్. పవన్ కుమార్ , ఉపాధ్యక్షుడు బి. రామ్ సింగ్, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి, లాభాలు పెరిగే ప్రతి అడుగులో వీరి చెమట చుక్కల వంతు తగిన భాగస్వామ్యం ఉందన్నారు. కాబట్టి సింగరేణి లాభాల వాటా బోనస్, పి ఎల్ ఆర్ బోనసులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా తరహాలో హై పవర్ కమిటీ వేతనాలు వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. సింగరేణి ఉత్పత్తిలో 70% కాంట్రాక్టర్ల ద్వారా జరుగుతోంది. వేల కోట్ల లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకూ సమాన భాగస్వామ్యం ఉందని, కాబట్టి సమాన పనికి సమాన వేతనం, అన్ని రకాల బోనస్‌లు అందించడం ప్రభుత్వం, యాజమాన్యం బాధ్యతన్నారు. ఇది ఎటువంటి భిక్ష కాదని, ఇది వారి కష్టానికి తగిన న్యాయం మాత్రమేనన్నారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను రిపేర్లు చేసి కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని, ప్రస్తుతం కొందరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వీటిని అక్రమంగా ఆక్రమించి, కనీస అద్దె కూడా చెల్లించడం లేదని, దీనిని వెంటనే నిలిపివేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు సింగరేణి వైద్య సౌకర్యాలను అందించాలన్నారు. సెప్టెంబర్ 15న హెడ్ ఆఫీస్ ముందు జరగబోయే మహాధర్నాలో జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొంటారని, అన్ని కాంట్రాక్ట్ కార్మికులు ఏకతాటిపైకి వచ్చి దీన్ని విజయవంతం చేయాలి. ఈ పోరాటం ఢిల్లీ వరకు వెళ్లే దీర్ఘకాలిక ఉద్యమంగా మారవచ్చు. కార్మిక హక్కులు సాధించేంత వరకు బి.ఎం.ఎస్ విశ్రమించదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ), బి. రామ్ సింగ్ (సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం), ఇంతనూరి నాగేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి), దొడ్డి నిర్మల, రాకేష్, అలాగే పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై విచారణకు ఎమ్మెల్యేకు వినతి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- 2024 ఫిబ్రవరి లో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో జరిగిన అవినీతి , అక్రమాలను పీసిసి ప్రెసిడెంట్ దృష్టికి తీసుకెళ్ళి నిఘా వర్గాల ద్వారా విచారణకు ఆదేశిస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపినారని పీఆర్ టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వర్ రావు, బి రవి తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద సంఘముగా చెప్పుకుంటున్న ఉపాధ్యాయ సంఘం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రతిపక్ష బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ద్వారా, ఇతర ప్రైవేట్ వ్యక్తుల ద్వారా కోట్లాది రూపాయల డబ్బులు అందినదని, అట్టి నగదును ఎన్నికల్లో, విచ్చలవిడిగా పంపిణీ చేశారని, మద్యం సరఫరా చేసారని ప్రచారం జరుతున్న నేపథ్యంలో వీటిపై నిఘా వర్గాల ద్వారా విచారణ జరపాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకి వినతి పత్రం అందజేశారు. దీనినిపై పీసిసి ప్రెసిడెంట్ దృష్టికి తీసుకెళ్ళి విచారణకు ఆదేశించేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో డబ్బు, మద్యం పంపిణీతో కలుషితం చేయడం, ఉపాధ్యాయ వృత్తికి మాయని మచ్చ. నిఘావర్గాల ద్వారా విచారణ జరిపిస్తామని ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడతమని తెలిపినట్లు వారు వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ

### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదములు : లేళ్ల గోపాలరెడ్డి





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇండ్ల నిర్మాణం చేపట్టి బేస్ మెంట్ వరకు నిర్మించిన లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో తొలివిడత రూ 1లక్ష జమ అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లేళ్ల గోపాలరెడ్డి తెలిపారు. పడమట నరసాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్దిదారులకు మొదటి దఫా బిల్లులు మంజూరయ్యాయని,లబ్దిదారుల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బిల్లుల మంజూరుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయని తెలిపారు. దింతో ప్రభుత్వ కార్యక్రమాల పట్ల ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ప్రోత్సహించి నిర్మాణాలు చేపట్టే విధంగా చూసిన హౌసింగ్ ఏఈ, పంచాయితీ కార్యదర్శికి గోపాలరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకలు



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ గిరిజన జాతి ముద్దుబిడ్డ ఎన్నో ఉద్యమాల రథసారథి తెలంగాణ ఉద్యమకారుడు, సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ చేతుల మీదుగా నూతన బాధ్యతలు తీసుకున్న సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, బంజారాల ముద్దుబిడ్డ , గర్జించే గళానికి , గరీబోళ్ల బలానికి, అండదండలుగా నిలబడ్డ సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాణావత్ హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్, జగదంబా దేవి, భద్రాచలం రాముని ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో వర్ధిల్లాలని ఇంకా మరెన్నో ఉన్నంత రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక ఉపాధ్యక్షులు అజ్మీరా వెంకన్న నాయక్, భూర్గంపాడు మండల అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సురేష్ నాయక్, మండల యూత్ ప్రెసిడెంట్ తేజావత్ ప్రేమ్ కుమార్ నాయక్, సారపాక టౌన్ అధ్యక్షుడు అంగోత్ రఘునాయక్, టౌన్ ఉపాధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ ,సారాపాక టౌన్ యూత్ అధ్యక్షులు భూక్య వినోద్ నాయక్ ,సారాపాక టౌన్ యూత్ఉపాధ్యక్షులు గుగులోత్ గణేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి బాదావత్ నాగరాజు నాయక్ , టౌన్ కార్యదర్శి భానోత్ రంగా నాయక్ ,టౌన్ ప్రచార కార్యదర్శి లకావత్ హరిలాల్ నాయక్ ,యూత్ భూక్యా కిషోర్ నాయక్ ,సేవలాల్ సేన సలహాదారులు అజ్మీర రాంజీ నాయక్, ధరావత్ రాములు నాయక్, భూక్యా రాజు, భూక్య పవన్ , హరికృష్ణ అంబోతు హేమల, వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

# ముర్రేడు నుంచి ప్రవహిస్తున్న నీరు

### ముర్రేడు కేంద్రంగా విస్తరించిన పచ్చిక బయళ్ళు

### శ్రీనివాసగిరి నుంచి అందంగా కనిపిస్తున్న పరిసరాలు

### అద్భుతం.. ప్రకృతి సోయగం

### కనువిందు చేస్తున్న అందాలు



పాల్వంచ, సూర్య (మేజర్న్ న్యూస్) - చుట్టూ పచ్చిక బయళ్ళు.. .మధ్య నుండి ప్రవహించే ముర్రేడు.. మధ్య మధ్యలో కనువిందుచేసే వరి పొలాలు. సుదూర ప్రాంతంలో కనిపించే గుట్టలు...వీటి మధ్య నుంచి గిరిజన గ్రామాలకు వెళ్లే రహ దారి. భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని శ్రీనివాస కాలనీ శ్రీనివాస గిరి (గుట్ట)పై నుంచి కనిపించే ప్రకృతి అందాలు కను విందు చేస్తా యి.1600 మెట్లు ఎక్కితే కానీ గుహలో దర్శనం ఇవ్వని స్వయం భూ అద్భుత వెంకటేశ్వర స్వామి.. ఆలయ ధ్వజస్తంభం నుంచి కనిపించే ప్రకృతి అందాలు ఔరా అనిపించక మానవు. వర్షాకాలంలో పరిమడులలో నిలిచిన నీరు, మధ్య మధ్యలో ఎత్తైన చెట్లు. దమ్మపేట పాల్వంచ రహదారికి ఇరువైపుల కనిపించే భవనాలు చూపరులను ఆకట్టుకుంటాయి. దీనిని చూసిన ఎవరైనా తమ సెల్ ఫోన్లలో బంధించక మానరు.

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్

### విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలుకు సిద్ధం అవ్వండి

### ఉప్పుశెట్టి రాహుల్ ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి

### ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్ అని ఆ సంఘం జిల్లా మాజీ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని రాహుల్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆవిర్భావ సభల్లో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకుల చెర నుండి భరతమాత విముక్తి కోసం విద్యార్థులను అందరిని ఒక్క తాటిపైకి తీసుకురావటానికి లక్నో నగరాన బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆనాటి నుండి నేటి వరకు సమరశీల ఉద్యమాలు కొనసాగిస్తున్న ఈ దేశ ప్రథమ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్య ఉపాధి హక్కుల సాధనకై సమరశీల పోరాటాల కు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని కేవలం డబ్బున్న వాడే విద్యను అభ్యసించే రోజులు రాబోతున్నాయని ఇటువంటి విద్యా వ్యతిరేక నూతన విద్యా విధానాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు సమానమైన విద్యను అందించాలని డిగ్రీలు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్(బిఎంఈజిఏ ) అమలు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్మెంట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సృజన, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజ్ కమల్, శ్రీనివాస్, వినయ్, పవన్, అనిల్, రాకేష్, హరీష్, సతీష్, ప్రియాంక, రమ్య, రోజా, నిరోష, కవిత తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి లోని 36 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 97 మంది లబ్దిదారులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య సీఎంఆర్ఎఫ్(ముఖ్యమంత్రి సహాయనిధి) చెక్కులను మంగళవారం టేకులపల్లి పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. ఇల్లందు క్యాంప్ కార్యాలయంలో జరిగిన రూ.33.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ ,సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని, పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా, తమ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, బోడ మంగీలాల్, మధురెడ్డి, సంజయ్, సరిత, భూక్యా శంకర్, సర్దార్, కాలే ప్రసాద్, నర్సింగ్ లక్ష్మయ్య, రాందాస్, బానోత్ రవి, శంకర్,ఈశ్వర్, నవీన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న ఐఎన్టీయూసీ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయండి

### ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి ఇల్లందు ఏరియా 24 సివిల్ డిపార్ట్మెంట్ అసంఘటిత కార్మికులతో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పిట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ జేవీలు మాట్లాడుతూ..సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు 24 ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ నందు  అసంఘటిత కార్మికులతో ఈ పిట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ యూనియన్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 14తేదీన ఐఎన్టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను అసంఘటిత కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 24 సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 72 గంటలు అప్రమత్తంగా ఉండండి







### భారీ వర్షాలపై టెలి కాన్ఫరెన్స్లో సీఎం ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్రంలో రాబోయే 72 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేసి, ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలనే సూచనలు ఇచ్చారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఎక్కడ ఏం జరిగినా వెంటనే కంట్రోల్ రూమ్కి సమాచారం చేరేలా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, డ్రైనేజ్ వ్యవస్థను పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాల తీవ్రత ఆధారంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ఇవ్వడం, ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ సదుపాయం కల్పించడం, ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం పొందడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రాణల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, విద్యా చందన తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, వరదలు వచ్చే ప్రాంతాలను గుర్తించి ముందుగానే హెచ్చరించాలని, నదులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లరాదని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం పాటించి వ్యాధుల వ్యాప్తి నివారించాలని, రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, ఆసుపత్రుల్లో విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పంచాయతీ అధికారి చంద్రమౌళి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య అధికారి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న నర్సరీలు...

### కలకల్లాడాల్సిన నర్సరీ ఎండు ముఖం

### మొక్కలు చనిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

### నర్సరీలో వాచర్,  మోటార్ సమస్య ను పరిష్కరించాలని డిమాండ్.

### చంద్రుగొండ మండలం రెపల్లవాడ నర్సరీ అధ్వానం





**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)-** నర్సరీల్లో మొక్కల పెంపకంలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించి పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో కొంతమంది అధికారులు స్వార్థంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది. గత పదేళ్లకుపైగా నర్సరీల్లో మొక్కలు పెంచుతుండగా ప్రస్తుతం మాత్రం నర్సరీల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారినట్లు తెలుస్తోంది. మండలంలో ని రెపల్లవాడ గ్రామంలో నర్సరీల నిర్వహణ అగోచరంగా ఉంది. ఈ నర్సరీని కొట్టేసుకుని నాధుడు కరువయ్యాడు. నర్సరీలో వాచర్ సమస్య అలాగే మోటర్ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు. నర్సరీలో 12,000 మొక్కలను పెంచారు అందులో చాలావరకు మొక్కలు ఎండిపోయాయి. ఉన్నతాధికారులు స్పందించి దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తీసుకొని రావాలని స్థానికులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### నేడు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి





**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** పట్టణంలోని అంబేద్కర్ నేడు మా పక్ష పార్టీల ఆధ్వర్యంలో  జరిగే ధర్నా, దిష్టి బొమ్మల దహన కార్యక్రమాన్ని  విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి  సాయిబాబా పిలుపునిచ్చారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్లో సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ ప్రజా పందా పార్టీల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై కేసులతో దాడులకు తెగబడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అంబేద్కర్ సెంటర్లో నేడు జరిగే ధర్నా, ప్రధానమంత్రి, హోంమంత్రి  నరేంద్ర మోడీ, అమిత్షాల దిష్టి బొమ్మల దహన కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయరా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి తులసీరామ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పట్టణ కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, రైతు, కార్మిక సంఘాల, మండల, జిల్లా నాయకులు ఇట్టి వెంకటరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, నిమ్మల రాంబాబు, నరహరి నాగేశ్వరరావు, కరీం, సత్యనారాయణ, కోరే కృష్ణ తదితరులు పాల్గొన్నారు